Licenced to Post without Prepayment (PMG/VJ/PWPP/17/2009-11)

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

జిమ్మార్కైము

సంపుటి: 82 • సంచిక: 38 • 23-9-2011 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

జిమ్మార్కైము
పాగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
చందాలకు
98489 66190



మేకపాటి మెడకు సిబిఐ కేసుల ఉచ్చు!



- కెఎంసి సంస్థలోకి 550 కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడి ఎలా వచ్చింది?
- ఇండియాలో ఎవరికీ లేని 220 కోట్ల రూపాయల విలాసవంతమైన నౌక గౌతమ్‌రెడ్డి కొనుగోలు చేయడంపై ఆరా.
- వ్యాపారం లేకున్నా 150 కోట్ల అప్పు ఎలా కట్టారు.



నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి మెడకు సిబిఐ కేసుల ఉచ్చు బిగుస్తున్నట్లు నమ్మకంగా తెలుస్తున్నది. రాజ మోహన్‌రెడ్డి వైఎస్ జగన్‌కు నమ్మినబంటు. జగన్ కాంగ్రెస్‌తో విభేదించిన పక్క క్షణం నుంచే రాజ మోహన్‌రెడ్డి ఆయన వెన్నంటి వున్నాడు. ఎవరెన్ని ఒత్తిళ్లు తెచ్చినా పట్టించుకోలేదు. ఢిల్లీ పెద్దలు చేసిన హితబోధలు చెవికెక్కించుకోలేదు. పైపెచ్చు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తానే కో పైలెట్ అన్నంత చురుకుగా వ్యవహరిస్తున్నాడు. జగన్ తరపున రాజీనామా చేసిన ఏకైక పార్లమెంట్ సభ్యుడు ఆయన. దాన్ని త్వరగా ఆమోదింప చేసుకొని, నెల్లూరు నుంచి ఉప ఎన్నికలలో పోటీ చేయాలని, కడపలో జగన్ వలె తానూ అఖండ మెజార్టీతో చరిత్ర సృష్టించాలని వువ్విళ్లూరుతున్నాడు. రాజమోహన్‌రెడ్డి తత్వానికి విరుద్ధమైన పోకడ ఇది. సాధారణంగా ఆయన ఎన్ని కలలో తప్ప జనానికి కన్పించడు. రోజూ జరిగే రాజ కీయ వివాదాలు, వ్యవహారాలలో వేలు పెట్టడు. అటువంటిది ఏ కారణం చేతనో తెలియదు కానీ జగన్ కోసం పూర్తి కాలపు రాజకీయవాదిగా మారి పోయాడు.

నేరుగా కేసు

జగన్ అక్రమ ఆస్తుల మీద సిబిఐ పెట్టిన కేసులో రాజమోహన్‌రెడ్డి పేరు లేదు. జగన్ కంపెనీ లలో పెట్టుబడి పెట్టిన వారి జాబితాలోనూ ఆయన వూసు లేదు. అందువల్ల సిబిఐ కేసులకు ఆయనకు ఎటువంటి సంబంధం వుండదనే అందరూ భావిం చారు. కానీ విచిత్రంగా ఆయన మీద సిబిఐ నేరుగా కేసు పెట్టే ప్రయత్నంలో వుందని తెలుస్తున్నది.

రాజమోహన్‌రెడ్డికి సంబంధించిన కెఎంసి కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ కంపెనీ తీవ్రమైన ఆర్థిక నేరా లకు పాల్పడిందనే కోణంలో సిబిఐ దర్యాప్తు జరుపు తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. రోడ్ల నిర్మా ణంలో సుదీర్ఘ చరిత్ర వున్న కంపెనీ ఇది. నలభై ఏళ్లుగా ఆయన వ్యాపకం, వ్యాపారం అదే. ఎన్నో కష్టాలు పడి, ఎగుడు దిగుడులు చవి చూసి కెఎంసి కంపెనీని వున్నత శిఖరాలకు చేర్చాడు. ఇటీవల కొంతకాలంగా దాని వ్యవహారాలను పెద్ద కొడుకు మేకపాటి గౌతమ్ రెడ్డి నిర్వహిస్తున్నాడు. గౌతమ్ రెడ్డి వైఎస్ జగన్‌కు ప్రాణ స్నేహితుడు. వారిద్దరి మధ్య ప్రగాఢ అనుబంధం వుంది. రాజమోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముందు వరుసలో నిల బడితే, గౌతమ్‌రెడ్డి తెరవెనుక కీలక మంత్రాంగం నడిపిస్తూ వుంటాడు. 2008 నుంచి ఈ కంపెనీ మర్రి చెట్టు వూడలు పరచుకొన్నట్లు విస్తరిస్తున్నది. బిఓటి ప్రాతిపదికన స్వయంగా రోడ్లు నిర్మించే కాంట్రాక్టులు, దాదాపు పది వరకు వున్నాయి వారి చేతిలో. మరొకప్రక్క దాదాపు 7వేల కోట్ల విలువ చేసే రోడ్డు నిర్మాణం కాంట్రాక్టులున్నాయి. ఇందు కోసం వారు పెద్ద సంఖ్యలో అనుబంధ కంపెనీలు స్థాపించారు. గురువాయూర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్, పింక్ సిటీ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్, ఈస్ట్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్, బృందావన్ ఇన్‌ఫ్రా కంపెనీ లిమిటెడ్, ఓబి ఇన్‌ఫ్రా స్ట్రక్చర్స్ లిమిటెడ్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే లిమి టెడ్, త్రిసూర్ ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్, నార్త్ మల బార్ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్, సౌత్ మలబార్ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్, సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్, కెఎంసి ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్, కెఎంసి రోడ్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కెఎంసి పవర్ హోల్డింగ్స్ లిమిటెడ్.... ఇట్లా తామర తంపరగా కొత్త కంపెనీలను స్థాపించారు గత రెండు మూడేళ్ల కాలంలో.

ఈ కంపెనీలన్నిటి పేర్లతో వివిధ బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొన్నారు. దాదాపు ఇరవై బ్యాంకులు ఒక దానితో మరొకటి పోటీ పడి మరీ కొన్ని వేల కోట్ల రూపాయల రుణాలిచ్చాయట. మరొకప్రక్క వీరు చేపట్టిన బిఓటి ప్రాతిపదిక ప్రాజె క్ట్‌లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందలాది కోట్ల రూపాయలు వయబిలిటీ గ్యాప్ ఫండ్ నెపంతో గ్రాంటుగా ఇచ్చాయి. ఒక్క కడప కర్నూలు రోడ్డు పని పేరుతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కెఎంసి కంపెనీకి 700 కోట్ల రూపాయలు ఉచితంగా ఇచ్చాడు.




విలాసవంతమైన పడవలు ఈ విధంగా వుంటాయి.

రుణ మర్మం

ఇంత స్వల్ప కాలంలో ఒక్క కంపెనీకి బ్యాం కులు వేల కోట్ల రూపాయల అప్పులివ్వడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్ల రూపాయల గ్రాంట్లు మంజూరు చేయడం సిబిఐకి చెందిన ఆర్థిక నేరాల

కొరవ 14వ పేజీలో

కార్టూన్ స్పేస్



తల దించేది లేదంటూ...
వాళ్ల ఏర్పాట్లో వాళ్లూ ఉన్నారట...!

ఓటు గాలాలు

వైఎస్ జగన్ పుణ్యాన పతనమై పోయిన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను పునరుద్ధరించుకోవడానికి నానా తంటాలు పడుతున్నాడు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి. రాజశేఖర్‌రెడ్డి మరణం అటు కాంగ్రెస్ పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని కూడా కృంగదీశాయి. ప్రజలలో వాటి పట్ల విశ్వాసం సడలిపోయింది. అభిమానం చెదిరిపోయింది. వైఎస్ కాలం నాటి పథకాలను యధాతథంగా అమలు చేస్తున్నప్పటికీ ప్రజలను ఆకట్టుకోవడం లేదు. వైఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులకు జగన్‌ను ఆదరించడం ద్వారా మాత్రమే కృతజ్ఞత చెల్లించుకోవాలన్న కోరిక సాధారణ ప్రజలలో కన్పిస్తున్నది. అందువల్లనే జగన్ ఓదార్పు యాత్రలు అంతగా విజయవంతమౌతున్నాయి. కడప ఉప ఎన్నికలలో ఆయనకు చరిత్ర ఎరుగని రీతిలో బ్రహ్మరథం పట్టారు. ప్రజల మనసులలో ఇదే భావనలు కొనసాగితే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు అంధకారమయం కాక తప్పదు. జగన్ అవినీతి పరుడని పత్రికలు ఎంతగా గొంతు చించుకొని ప్రచారం చేస్తున్నా, సిబిఐ దర్యాప్తు విస్తృతంగా నడుస్తున్నా జనంలో ఆ విషయం పెద్దగా ప్రస్తావనకు రావడం లేదు. అవినీతిని జనం పట్టించుకోవడం లేదేమో అన్న అభిప్రాయం కలుగుతున్నది, జగన్‌కు లభిస్తున్న ఆదరణ చూస్తే.

ఈ నేపథ్యంలో పార్టీని బ్రతికించుకోవడం, భవిష్యత్తును జాగ్రత్త పరచుకోవడం కిరణ్‌కుమార్ రెడ్డి మీద వున్న పెద్ద బాధ్యత. నిజానికి అంత పెద్ద బరువు మోసే శక్తి సామర్థ్యాలు, అనుభవం, అవగాహన కిరణ్‌కు లేవు. విస్తృత స్థాయిలో రాజకీయ వ్యూహాలను రచించి, అమలు చేసే కార్యకలాపాలలో ఆయన ఏనాడూ పాలు పంచుకోలేదు. తన నియోజకవర్గ పరిధి దాటి, తన స్వంత చిత్తూరు జిల్లాలో కూడా చురుకైన రాజకీయ కార్యక్రమాలు చేపట్ట లేదు. రాష్ట్రస్థాయిలో ఎన్నికల నిర్వహణలో పాలు పంచుకోలేదు. పరిపాలనా పరమైన అనుభవం కూడా శూన్యం.

ఈ నేపథ్యంలో కోమాలోకి జారుకొన్న కాంగ్రెస్ పార్టీకి ప్రాణవాయువులు నింపి, మళ్లీ బ్రతికించే బాధ్యత కిరణ్‌కుమార్ రెడ్డి మీద పడింది. అందుకాయన ఎంచుకొన్న మార్గం – జనానికి ఓటు గాలాలు విసరడం. వైఎస్‌కు అంత మంచి పేరు రావడానికి ప్రభుత్వం అమలు చేసిన పథకాలే కారణం కాబట్టి, అంతకు మించిన ప్రయోజనాలు కల్గించే కొత్త పథకాల ద్వారా ప్రజలను ఆకట్టుకోవాలని చూస్తున్నాడాయన. ఆ ప్రయత్నం ఆరంభంగా 15లక్షల ఉద్యోగాలు చూపాడు. ఎన్నికల లోగా అంత మందికి ఉద్యోగాలు చూపిస్తానని బాస చేస్తున్నాడు. ఇప్పుడు తాజాగా కిలో బియ్యం ఒక రూపాయకే ఇస్తానని ప్రకటించాడు.

కిలో బియ్యం పథకం అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు వంటిది. ముప్పయ్యేళ్ల క్రితం ఎన్టీరామారావు ఈ ఆకర్షణతో జనాన్ని ఆకట్టుకొన్నాడు. ఆరోజులకు అది గొప్ప ప్రయోజనం. కానీ అదే పథకం ఆ తర్వాత ఆయనకే ఉపయోగపడలేదు. ఇప్పుడు కొత్తగా దాని ద్వారా ప్రజలను ఆకట్టుకోగలనను కోవడం కిరణ్‌కుమార్ రెడ్డి భ్రమ మాత్రమే. రేషన్ బియ్యానికి ఇది వరకటి ప్రాధాన్యత లేదు. చాలా మంది పేదలు కూడా దాని పట్ల ఆసక్తి చూపడం లేదు. భూముల ధరలు, కూలీ రేట్ల పెరుగుదల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. బియ్యం ముష్టికి ఆశ పడే స్థాయిని జనం ఎప్పుడో దాటి పోయారు.

జమీన్‌రైతు

అయితే ఇందులోనూ కిరణ్ ప్రజలకు చేస్తున్న మేలు కంటే, కీడే ఎక్కువ అన్న వాదన కూడా వుంది. కిలో బియ్యం ధరను రెండు నుంచి రూపాయకు తగ్గించిన కిరణ్, బియ్యం మొత్తాన్ని కూడా 30 నుంచి 20 కిలోలకు తగ్గించాడు. అంటే 20 కిలోల మీద తగ్గిన ఖర్చు ఇరవై రూపాయలైతే, పది కిలోల బియ్యం మార్కెట్లో కొంటే పెరిగే ఖర్చు రెండు వందల రూపాయలు. బియ్యం పథకం వంటి చవకబారు ప్రయత్నాల వల్ల ఓట్లు రాబట్టుకోగలమనుకోవడం పెద్ద భ్రమ.

ఉద్యోగాల కల్పన మాత్రం నిజంగా అభినందించవలసిన పథకం. అయితే ఆచరణలో అది ఎంతవరకు సాధ్యమో తెలియదు. ఏ రంగంలో ఉద్యోగ అవకాశాలు పెంచదలిచాడో తెలియదు. ఆ పథకాన్ని అనుకొన్న లక్ష్యంలో సగం మేర అమలు చేయగలిగినా కిరణ్‌కు ప్రజలలో ప్రతిష్ఠ పెరుగుతుంది. పార్టీకి కూడా ఉపయోగం కలుగుతుంది.

జనవాక్కు

జూదగృహాలుగా ముద్రపడిన క్లబ్‌లు!

వందేళ్ల క్రితం ప్రతి టౌన్‌లో రిక్రియేషన్ కోసం అప్పటి కలెక్టర్లు, ప్రభుత్వ అధికార్లు ప్రభుత్వ స్థలంలో ఒక సొసైటీ ద్వారా క్లబ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటి ముఖ్య ఉద్దేశ్యం టౌన్‌లోని విఐపిలు, అధికార్లు, లాయర్లు, ప్రముఖులు వారి ఫ్రైవసీ, అభిరుచుల కనుగుణంగా పత్రికలు, మ్యాగజైన్స్ చదవడం, గేమ్స్, స్పోర్ట్స్‌తోపాటు పేకాట ఆడడం ఆనవాయితీగా వస్తోంది. సామాజిక, ఆర్థిక, మానవ సంబంధాలు క్లబ్‌ల ద్వారా పెంపొందేవి. అయితే దురదృష్టవశాత్తు ఈ మధ్యకాలంలో ఈ క్లబ్‌లను జూదగృహాలుగా మాత్రమే అధికార్లు చూస్తున్నారు. పేకాట చట్టబద్ధమైన ఆట అని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసింది. పోలీసులు మాత్రం తనిఖీలు చేసినప్పుడు తప్పుడు కేసులు పెడుతూ క్లబ్బులు మూతపడేలా చేస్తున్నారు. గుర్రపు పందాలు, షేర్ మార్కెట్, మద్యం, సిగరెట్స్ కంటే క్లబ్‌లు ప్రమాదకరం కాదు. కాని వీటివల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఆదాయం రాని బాధ్యతగా నడిచే క్లబ్‌ల మూత వేయడం వల్ల అనధికార క్లబ్‌లు ఏర్పడి అక్కడ పేకాట ఆడి ఎన్నో కుటుంబాలు నాశన మౌతున్నాయని ప్రభుత్వం గమనించమనవి.

డాక్టర్ చిల్లకూరు మోహన్‌రెడ్డి నెల్లూరు

పెన్షనర్ల అవస్థలు

కేంద్ర కార్మిక శాఖ నేతృత్వంలో ప్రతి నెలా అందజేసే పెన్షన్ చాలక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. పెన్షన్ నెలలో ఒకే తేదీలో రాదు. పద్ధతిపాడు లేకుండా నెలంతా వస్తుంది. గత కొన్నేళ్లుగా ఒక్క రూపాయి కూడా పెరగకుండా పెన్షన్ పొందేవారు చాలా మంది వున్నారు. గత ఏడాది ఇపిఎఫ్ నిపుణుల బృందం పెన్షనర్ల సమస్యలను అర్థం చేసుకొని అందుకు తగ్గట్టుగా సంస్కరణలతో కూడిన నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. నివేదిక సమర్పించి సంవత్సరం గడుస్తున్నా కూడా సంస్కరణలు చేయకపోవడం వల్ల పెన్షనర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని నివేదికలను త్వరితగతిన అమలు చేయమనవి.

సిహెచ్.సురేష్‌బాబు నెల్లూరు

ఈ పద్ధతి బాగోలేదు!

ప్రస్తుతం అమలవుతున్న విధానం ప్రకారం ఖాతాదారులకు డిపాజిట్లపై వడ్డీ సంవత్సరానికి పది వేల రూపాయలు దాటినప్పుడు దానిలో నుండి ఆదాయపు పన్ను మినహాయిస్తున్నారు. మధ్యతరగతి వారికి, పెన్షనర్లకు ఈ పన్ను కోత అదనపు భారం అవుతోంది. బ్యాంకుల వడ్డీరేట్లు నానాటికీ క్షీణిస్తున్న దశలో ఈ పన్ను కోత కనిష్ట పరిమితి పది వేల నుండి పాతిక వేలకు పెంచితే సామాన్య ప్రజానీకానికి ఎంతో ఊరట కలుగుతుంది. పైసా పైసా కూడ పెట్టు

కొరవ 14వ పేజీలో

70 ఏళ్ల క్రితం ఈవారం

26-9-1941
పేజీలు : 10 వెల: అణా

బెజవాడ గోపాలురెడ్డిగారి విడుదల

మాజీ మంత్రి బెజవాడ గోపాలురెడ్డి గారు 6–10–1941వ తేదీన తిరుచినాపల్లి జైలు నుండి విడుదలై 7వ తేది సాయంత్రం కావలి పాసింజరులో నెల్లూరుకు వత్తురు.

నెల్లూరు ముచ్చట్లు
వి.ఆర్.హైస్కూల్

కమిటీవారు ఆరవ ఫారము ఇంగ్లీషు బోధనకు వేగూరు వెంకటప్పయ్యగారిని తీసివేసి ఆస్థానే గణేశయ్యరుగారిని నియమించారట. సంతోషమే. ఈ అయ్యరు వెనుక మిషన్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడుగా వుండి పేరు పొందినవాడేనట. అయితే తెలుగు వాడెవ్వడూ దొరక్కపోయినాడా అనేదే మా ప్రశ్న. ఈ అసంతృప్తి తీర్చారు సరే! ఆప్షనల్ మాథమాటిక్స్ విషయం ఏమి చేశారు?

ఇంగ్లాండు నుండి వచ్చిన విద్యార్థి

గూడూరు తాలుకా మొలగనూరు వాస్తవ్యులు నల్లపరెడ్డి రాఘవరెడ్డి గారి పుత్రుడు రామరాఘవరెడ్డి ఇంగ్లాండులో ఎంఎస్‌సి పరీక్షలో ఉత్తీర్ణులై అక్కడ రూ.300ల జీతంతో అడ్మిరాలిటీలో ఉద్యోగం చేస్తూ తండ్రిగారి పిలుపుతో సుఖంగా నేడు ఇల్లు చేరాడు. ఇంగ్లాండు నుండి అమెరికా వచ్చి అమెరికా నుండి 101 రోజులు సముద్ర ప్రయాణంతో చేరుకున్నట్లు వార్త.

వెంకటగిరి – రాపూరు రోడ్డు

65 సంవత్సరాలుగా ఈనాడు ఈ పని ప్రారంభిస్తే వెలికంటి వద్దకే ఆగిపోయింది. అది ఏ స్థితిలో వుందో విచారించే దిక్కులేదు. నలిమోరు నర్సారెడ్డిగారే వుంటే ప్రెసిడెంటును నిద్ర బోనిచ్చేవాడా? ఏం గోవిందరెడ్డి గారూ? ఏం చెప్తారు?

50 ఏళ్ల క్రితం ఈవారం

22-9-1961
పేజీలు: 12 వెల: 0-20 న.పై

31 ఏండ్ల తల్లికి 18 మంది పిల్లలు

ఇటీవల కాలిఫోర్నియా వాసియైన ఫ్రాన్సిస్ బియర్డ్‌లీ అనే వ్యక్తితో వివాహం జరిగిన ఫలితంగా శ్రీమతి హెలెన్‌నార్త్ అనే 31 ఏండ్ల స్త్రీ 18 మంది పిల్లలకు తల్లియైంది.

ఇంత పూర్వం జరిగిన పెండ్లి వల్ల శ్రీమతి నార్త్‌కు 8 మంది పిల్లలు, కొత్త భర్తవల్ల పది మంది పిల్లలు కలిగారు.

20 మంది కలిగిన ఈ సంయుక్త కుటుంబానికి ప్రతిసారీ చేసే భోజనానికి 9 పింట్లు(సుమారు 18 శేర్లు) పాలు, 40 గ్రుడ్లు, చద్దెన్నానికి, మధ్యాహ్న భోజనానికి ఏడు పౌనుల మాంసం కావాలని అంచనా వేశారు.

యంత్రాలు కాదు – మానవులే!

బ్రిటన్‌లోని పోస్టాఫీసులో విద్యుచ్ఛక్తి యంత్రాలు ఈనాడు మామూలు జాబుల నుండి ప్యాకెట్లను, చిన్న చిన్న జాబుల నుండి పెద్ద వాటిని, చేతివ్రాత జాబుల నుండి అచ్చొత్తిన వాటిని వేరుచేసి తపాలా బిళ్లలపైన ముద్రలు వేస్తున్నవట. ఇక జాబులమీద వున్న చిరునామాను చదివే యంత్రాలు తయారు కావడానికి ఇంకెంతో కాలం పట్టేట్టులేదు.

బ్రిటన్‌లోని పాఠశాలల్లో అధ్యాపక యంత్రాలు కొన్ని వున్నాయి. అంటే విద్యార్థులకు అవి ఉపాధ్యాయులుగా పని చేస్తుంటాయి. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు అట్ట ముక్కలపై వ్రాసి, వాటిని ఆ యంత్రంలో వేసి మీట నొక్కితే సరైన సమాధానం, ఎలా సరైన సమాధానం వచ్చింది మొదలగు వివరణంతా వుంటుంది. ఎన్ని సార్లయినా సరైన సమాధానాన్నే చెప్తుందట ఈ యంత్రం.

నెల్లూరు ముచ్చట్లు

వివేకాకు ఆపరేషన్

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మోకాలుకు గతవారం హైదరాబాద్‌లో చేసిన శస్త్రచికిత్స విజయవంతమయ్యింది. ప్రస్తుతం అక్కడే విశ్రాంతి తీసుకొంటున్న ఆయన వచ్చే వారం నెల్లూరుకు రావచ్చు.

సిటీ ప్లానర్‌కు వివేకా పంచ్!

గత కొన్ని రోజులుగా ఖాళీగా వున్న నెల్లూరు కార్పొరేషన్ సిటీ ప్లానర్ పోస్టును 9వ తేది ప్రభుత్వం భర్తీ చేసింది. గ్రూప్ వన్ టాపర్ జి.వి.హెచ్. వరప్రసాద్ నేరుగా నెల్లూరు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. దీంతో నగరంలో లెక్కలేనన్ని అక్రమ కట్టడాల సంరక్షకుడు ఆనం వివేకానందరెడ్డికి కోపం వచ్చేసింది. ఎవరిని అడిగి ఉద్యోగంలో చేరావ్ అని ఆ యువ అధికారిని గదమాయించడంతోపాటు నెల్లూరు కార్పొరేషన్‌లో మాకొక చట్టముందని చెప్పడంతో వరప్రసాద్ హతాశుడయ్యాడట. హైదరాబాద్‌లోని డైరక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌లో పనిచేసే ఉన్నతాధికారులు వివేకాకు సర్ది చెప్పడంతోపాటు 'సార్ చెప్పినట్లు నడుచుకోమని' కొత్త సిటీ ప్లానర్‌కు సూచించినట్లు తెలిసింది. గ్రూప్ వన్ టాపర్ అయితేనేమి... నెల్లూరు రాజకీయం ఎంత పవర్‌ఫుల్‌నో వరప్రసాద్‌కు తెలిసివచ్చి వుంటుంది. ఇక ఈ అధికారి ప్రత్యేకంగా పనిచేస్తారని జనం ఆశించడం అనవసరమేమో?

వ్యాట్ తగ్గిస్తామని వసూలు చేసిందెవరు?

వ్యాట్‌ను తగ్గిస్తామని, ఈ విషయమై ముఖ్యమంత్రిని, తనను మేనేజ్ చేస్తామని నెల్లూరు జిల్లాకు చెందిన వర్తక ప్రముఖుడు వ్యాపారుల వద్ద 50 కోట్ల రూపాయలు వసూలు చేశారని రాష్ట్ర మంత్రివర్గంలో వివాదాస్పద మంత్రి డాక్టర్ శంకరరావు ఆరోపించారు. నెల్లూరు వర్తకుల దగ్గర వసూళ్లు అంటే ఎవరు చేస్తారోచెప్పబనిలేదనుకొంటాం.

మారని రమేష్‌రెడ్డి

తెలుగుదేశం పార్టీ సర్వాధినేత చంద్రబాబునాయుడికి స్వాగతం పలుకుతూ నెల్లూరు నగరంలో తాళ్లపాక రమేష్‌రెడ్డి పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, డివైడర్ల మధ్య బోర్డులు ఏర్పాటు చేశారు. వీటి నిండా తనదైవం ఎన్టీఆర్, ఆయన కుమారుడు బాలకృష్ణ బొమ్మలే అధికంగా పెట్టాడు. చంద్రబాబు ఫోటోలు చిన్న చిన్నవిగా వుంచాడు. గతంలో ఇటువంటి వివాదం మూలంగానే చంద్రబాబు రమేష్‌రెడ్డిని దూరంగా పెట్టాడు. అయినా కానీ ఆయనలో మార్పు రాని విషయం ట్రంకురోడ్డులో చర్చనీయాంశమయ్యింది.

ఆలస్యంగా రంగులు

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయానికి రంగులు వేయించడంలో ఆ పార్టీ నేతలు వెనుకబడ్డారు. 20వ తేది చంద్రబాబు జిల్లా పర్యటనకు రాగా 19వ తేది సాయంత్రం వరకు పార్టీ కార్యాలయం ముందు వైపు రంగులద్దుతూ కనిపించారు.

విద్యుత్ కోతకు విలవిల!

మంచి ఎండాకాలంలోనూ నగరంలో గంటకు మించి విద్యుత్ కోత విధించలేదు. తెలంగాణలో సర్వజనుల సమ్మె మూలంగా సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోయిందంటూ 20వ తేది నుంచి నగరాల్లో నాలుగు గంటలపాటు విధిస్తున్న విద్యుత్‌కోతకు ఆఫీసుల్లో పనులు స్తంభించి పోతున్నాయి. విపరీతంగా కాస్తున్న ఎండ, దాని మూలంగా ఉబ్బకు విద్యుత్ కోత తోడవ్వడంతో నగర ప్రజలు విలవిలలాడిపోతున్నారు.

పెరిగిన పనబాక ఆస్తులు

మొన్నటి పార్లమెంటు ఎన్నికల సమయంలో 1.75 కోట్ల రూపాయలుగా వున్న కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి ఆస్తులు ఈ రెండేళ్లలో భారీగా పెరిగాయి. ఇటీవల ప్రధానికి మంత్రులు సమర్పించిన ఆస్తుల చిట్టాలో 16.12 కోట్ల రూపాయల ఆస్తి తనకున్నట్లు ఆమె చూపించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతోపాటు ఢిల్లీ, హర్యానాలలో కూడా పనబాక లక్ష్మికి ఆస్తులున్నాయి.

పెన్షనర్ల జాబితా ఇవ్వని కమిషనర్!

నెల్లూరు నగరంలో కార్పొరేషన్ ఉద్యోగులు ప్రతినెల ఒకటో తేది నుంచి ఐదవ తేదీ వరకు పంచే పెన్షనర్ల జాబితా తనకివ్వమని కార్పొరేషన్ ప్రత్యేకాధికారి లక్ష్మీకాంతం కోరినా కమిషనర్ ఆంజనేయులు ఆయన చేతికి అందివ్వనట్లు తెలిసింది. నగరంలో పంచుతున్న పెన్షన్లలో 30 శాతం బోగస్‌వి వున్నట్లు భోగట్టా. ఈ మొత్తం కార్పొరేషన్‌లో వివిధ ఉన్నత స్థాయిల్లో వున్న అధికారులకు నెలనెలా చేరిపోతుంది. ప్రత్యేకాధికారి జాబితా చూస్తే ఈ వ్యవహారాలన్నీ బయటపడతాయని నెల్లూరు నీళ్లు బాగా పడ్డ కార్పొరేషన్ కమిషనర్ దాన్ని లక్ష్మీకాంతం చేత చిక్కకుండా చేసాడట. లక్ష్మీకాంతంగారూ తమరు చూశాకే అక్టోబర్ నెలలో పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకొంటే కమిషనర్ గారి చేతివాటం మీకు తెలిసి వస్తుంది.

రైల్వే ఫీడర్స్ రోడ్డుపై నడక కష్టం

నెల్లూరు నగరంలో అతి ముఖ్యమైన రోడ్లు వేయడానికి 15 ఏళ్ల తర్వాత టెండర్లు పిలిచారు. వీటిలో రైల్వేఫీడర్స్ రోడ్డు కూడా వుంది. ఈ రోడ్డు పనిని మాజీ మేయర్ భానుశ్రీ బినామీ అమానుల్లాఖాన్ చేజిక్కించుకొన్నారు. పనులు మొదలుపెట్టి 45 రోజులయ్యింది. రోడ్డును రెండు అడుగులమేర త్రవ్వివిపారేశారే తప్ప పనులు మొదలు పెట్టలేదు. దీంతో ఈ ప్రాంతీయులు, ఈ వైపు రాకపోకలు సాగించేవారు నానాపాట్లు పడుతున్నారు. పవర్‌ఫుల్ కాంట్రాక్టర్ కావడంతో ఈ పని పురోగతి విషయమై ఆయన్ను అడిగిన అధికారేలేడు.

జెసి బదలీ ఆగిపోయినట్లేనా?

జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్ బదలీకి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఆయన్ను తిరుమల తిరుపతి దేవస్థానం జెఇఓగా మార్చారు. బాధ్యతలు తీసుకోను 16వ తేది తిరుమలకు కారులో బయలుదేరిన ఆయనను వెనక్కి రమ్మని హైదరాబాద్‌లోని సాధారణ పరిపాలన విభాగం నుంచి ఫోన్లు వచ్చాయి. దీంతో వెనుతిరిగి వచ్చిన ఆయన నెల్లూరు జెసిగానే విధులు నిర్వహిస్తున్నారు. తెలుగు వారినే ఈ పోస్టులో నియమించాలని ఆలయ పాలక మండలి ప్రభుత్వానికి సూచించడంతో హర్యానా వాసి అయిన గౌర్‌కు ఇబ్బందులొచ్చి పడ్డాయి.

సైకో లేడట!

జిల్లా మహిళలందరూ అదే పనిగా పలవరిస్తున్న సైకో నెల్లూరు, కావలి పట్టణాల్లో లేడని నెల్లూరు ఓఎస్‌డి నరసింహ కిషోర్ 18వ తేది ప్రకటించారు. నగర డిఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అపరిచితుల పేరిట అమాయకులను కొట్టవద్దని అనుమానితుల సమాచారం పోలీసులకు అందిస్తే తామే అంతా చూసుకొంటామన్నారు. నెల్లూరు నగరంలోని స్కూటరిస్టులు తమ స్కూటర్లను జాగ్రత్తగా పార్కింగ్ చేసుకోమని ఉచిత సలహా కూడా ఈ కొత్త అధికారి ఇచ్చారు. నిప్పులేనిదే పొగరాదు. సైకోపై వలువలు చిలువలుగా ప్రచారం జరగడం నిజం కానీ సైకో లేదనడం మాత్రం అబద్ధం సార్!

చెత్తకుండీలో రామలక్ష్మణులు!

దేముడంటే భయంలేని దొంగలు, మనుషులున్న రోజులివి. నెల్లూరు రామ్ నగర్‌లోని రామాలయంలో వారం క్రితం దొంగలు పడి రామలక్ష్మణులు, సీతాదేవి, ఆంజనేయస్వామి విగ్రహాలను దొంగిలించారు. ఏమయ్యిందో ఏమో 18వ తేది ఈ ప్రాంతంలోని చెత్తకుండీలో ఈ విగ్రహాలు వుండినాయి. నాల్గవ పట్టణ పోలీసులు వీటిని స్వాధీనం చేసుకొన్నారు.

మునిసిపల్ స్థలాల గుర్తింపు!

నెల్లూరు నగరంలో 130 ఎకరాల విస్తీర్ణంలోని కార్పొరేషన్‌కు సంబంధించిన 187 ఖాళీ స్థలాలను గుర్తించారు. కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక ఆదేశాలతో ఈ గుర్తింపు కొనసాగింది. ఈ స్థలాల్లో ప్రజల సహకారంతో పార్కుల అభివృద్ధికి ఒక ప్రణాళిక తయారు చేస్తున్నారు. ఆలోచన మంచిదే. ఈ విషయమై కార్యనిర్వహణ బాధ్యతను ప్రత్యేకాధికారి లక్ష్మీకాంతంకు ఇస్తే పనిలో ప్రగతి కనపడుతుంది.

డాక్టర్ శశికాంత్‌కు ప్రత్యేక బాధ్యతలు!

వాకాడు మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తుండిన డాక్టర్ జడ్.శశికాంత్‌ను పెద్దాస్పత్రిలో ఫోరెన్సిక్ విభాగం అధిపతిగా కలెక్టర్ నియమించారు. ఇక ఈయన నేతృత్వంలో శవ పరీక్షలు, అత్యాచారం బాధితుల పరిశీలన, పూడ్చిన శవాల పరీక్షల కేసులు చేపడుతారు. డాక్టర్ శశికాంత్ ఫోరెన్సిక్ విభాగంలో ఎమ్డీ చేశారు.

నగరంలోని సిద్ధార్థ ల్యాబొరేటరీ నిర్వాహకుడు, రంగస్థల నటుడు, దర్శకుడు కూడా అయిన నవనాధరావు కుమారుడే శశికాంత్. ఈ విభాగం ప్రతిష్ట పెంచేలా పనిచేస్తాడని ఆశిస్తున్నాం.

అమల వచ్చి వెళ్లింది!

వెంకటగిరిలో జరిగే పోలేరమ్మ జాతరలో జంతు బలులకు బదులు గుమ్మడికాయ, టెంకాయలు సమర్పించాలని కోరుతూ బ్లూక్రాస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, నటి అమల 18వ తేది పట్టణంలో ర్యాలీ నిర్వహించింది. గత ఏడాది కూడా అమల ఈ విషయమై వెంకటగిరి వచ్చి వెళ్లింది.

వీధి కొళాయిలకు చెల్లు

ఇక నుంచి వీధి కొళాయిల ద్వారా మంచినీళ్లు ఉచితంగా ఇవ్వలేమని మునిసిపల్ రీజనల్ డైరక్టర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ కొళాయి కనెక్షన్లు తీసుకోవాలని, తెల్లకార్డున్న వారికి 200 రూపాయలకే కొళాయి కనెక్షన్ ఇస్తామంటున్నారు.

హాంకాంగ్‌కు డాక్టర్ నారాయణరెడ్డి

నెల్లూరు పొగతోటలో డిఎన్ఆర్ అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్ అధినేత డి.నారాయణరెడ్డి పళ్లులేని వారికి కూడా పెట్టుడుపళ్లు అనిపించని వైద్యప్రక్రియ (ఇంప్లాంటేషన్)పై హాంకాంగ్‌లో జరిగే అంతర్జాతీయ దంత వైద్యుల సదస్సులో

కొరవ 14వ పేజీలో

చందాదారులకు మనవి

- చందా పంపించేటప్పుడు తమ చందా నెంబరు, పూర్తి పేరు, చిరునామా తెలియపరచండి.
- మీ చందా నెంబరు, చందా ఏ తేదికి అయిపోతుందో, అడ్రసు రేపరు మీదనే ముద్రించి వుంటుంది.
- 'జమీన్‌రైతు' చందాదార్లు తమ చందాను ఎం.ఓ/డి.డి లేదా Online‌లో ఆంధ్రాబ్యాంక్, విఆర్‌కాలేజ బ్రాంచి, నెల్లూరు అకౌంట్ నెంబర్: 106811011000423‌లో ZAMINRYOT పేరుతో జమచేయవచ్చు. సకాలంలో చందా చెల్లించవలసినదిగా కోరుతున్నాము.
- చెక్కులు స్వీకరించబడవు.

జీవిత చందా రూ.1000/-

సంవత్సర చందా

స్వదేశంలో రూ.200/-
విదేశాలకు రూ.1000/-

జమీన్‌రైతు

పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

వెండి స్పెషల్ ఆఫర్

925 STERLING SILVER
(EXPORT QUALITY)
ఆంధ్రాలోనే మెగా వెండి షోరూం
సిల్వర్ ప్లాజా
EXCLUSIVE SILVER SHOW ROOM
AUnit of GOLD PALACE
హోటల్ శివం ఎదురుగా,
జిల్లాపరిషత్ ఆఫీసు సెంటర్
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్ : 2331132, 2331121

వజ్రం - బంగారం - వెండి స్పెషల్ ఆఫర్

BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు
గ్రాముకు రూ. 50/- తగ్గింపు
డైమండ్స్‌పై 10% తగ్గింపు
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా,
జిల్లాపరిషత్ ఆఫీసు సెంటర్, ఆచారివీధి,
నెల్లూరు. ఫోన్ : 2331133, 2327611



నెల్లూరు రెడ్‌క్రాస్ నేతృత్వంలో నడిచే క్యాన్సర్ హాస్పిటల్‌కు లక్ష రూపాయలు విరాళాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్‌రెడ్డిని కలసి అందించిన రత్నం విద్యా సంస్థల డైరక్టర్ కె.వేణుగోపాల్.



నెల్లూరు నగరంలో మోటారు బైకుల దొంగలను పట్టుకొన్న సిసిఎస్ సిఐ సురేష్‌కుమార్ ఆ వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం.

సైకో కలకలం...

భయపడిపోతున్న మహిళలు • పట్టుకోవడంలో విఫలమైన పోలీసు

నెల్లూరు నగరంతోపాటు, కావలి పట్టణంలో సైకో వ్యవహారం కలకలం రేపుతోంది. వున్నట్టుండి ఒక వ్యక్తి మహిళలపై దాడి చేయడం, నగల అపహరణకు యత్నించడం, సినిమాల్లో మాదిరి క్షణాల్లో మాయం కావడం, మిద్దెలు, మేడలను అమాంతం ఎగిరి దూకడం లాంటివి చేస్తున్నాడని ప్రచారం జరగడంతో జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో ఒక రకమైన భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. క్రొత్త వ్యక్తి కన్పించినా, రాత్రివేళల్లో అపరిచితుడు తిరుగాడినా జనం భయంతో వణికి పోతున్నారు. మొదటగా సైకో సంచారం నెల్లూరులో బయటపడింది. బాలాజీనగర్ తదితర ప్రాంతాలలో పొట్టిగా, నల్లగా మరుగుజ్జులా వుండే వ్యక్తి మహిళలను వేధిస్తూ, దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడంతో కలకలం రేగింది. కొద్ది రోజులు ఆ ప్రాంత ప్రజలు హడలి పోయారు. ఇక్కడ సర్దుమణిగాక కావలిలో సైకో ప్రత్యక్షం కావడం, పలువురిపై దాడులుచేసి గాయపరచడంతో ఒక్కసారిగా కావలి అట్టుడికి పోతోంది. ఏ సమయంలో ఎక్కడ నుంచి సైకో వస్తాడో, ఎవరిపై దాడి చేస్తాడోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయంభయంగా కాలం గడుపుతున్నారు. యువకులు, మహిళలు కర్రలు చేతబట్టి పహారా కాస్తున్నారు. పోలీసులు చెప్పే దాన్ని బట్టి నెల్లూరులో హోటల్‌లో వంట మాస్టర్‌గా వుండేవాడని, వెంట రెండు జతల దుస్తులు వుంచుకొని దాడిచేసిన వెంటనే డ్రస్సుమార్చుకొని పరారవుతున్నాడని తెలుస్తోంది. అతన్ని పట్టుకొనేందుకు ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి కావలిలో బసచేసి మూడు మొబైల్ పార్టీలను నియమించినా అతను దొరకలేదు. మరోవైపు ఇదే అదునుగా భావించి దొంగలు పెట్రేగి పోతుండడంతో ప్రజల్లో ఒక రకమైన అలజడి నెలకొంది.

డైట్‌లో నలుగురే లెక్చరర్లు!

భావిభారత ఉపాధ్యాయులకు బోధన కరువు

ఉపాధ్యాయులను తయారు చేసే శిక్షణా సంస్థలోనే అధ్యాపకుల కొరత వుండడం ఆశ్చర్యపరచే అంశమైనా ఇది నిజం. పల్లిపాడు డైట్ కళాశాలే ఇందుకు నిదర్శనం. ఉపాధ్యాయులు, అధ్యాపకుల కొరతతో పాఠశాలలు, కళాశాలలకు తీసిపోవని నిరూపితం అవుతోంది అధికారుల ఉదాసీనత వలన. ఈ కళాశాలలో మొత్తం 23 మంది లెక్చరర్లు వుండాల్సి వుండగా కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారంటే అధ్యాపకుల కొరత ఎంత తీవ్రంగా వుందో తెలుస్తుంది. భావి ఉపాధ్యాయులను తయారుచేసి వారికి వివిధ అంశాల్లో శిక్షణనిస్తున్న ఈ కళాశాలలోనూ ఇంతటి సమస్య ఎదురౌతున్నా సంబంధిత అధికారులు, కలెక్టర్ స్పందించకపోవడంతో టీచర్ ట్రైనింగ్ తీసుకొనే పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ 16 మంది శిక్షకులకుగాను ఒక్క అధ్యాపకుడే వుండగా, ఏడుగురు సీనియర్ అధ్యాపకులకుగాను నలుగురు లెక్చరర్లు మాత్రమే వున్నారు. అసలే అధ్యాపకుల కొరత కళాశాలలను పట్టిపీడిస్తుంటే వున్న వారిలో జిలానీ బాషా ఆర్‌విఎం పిఓగా, బాలాజీ ఎఎంఓగా, ప్రసన్నాంజనేయులు గూడూరు డిప్యూటీ డిఇఓగా డెప్యుటేషన్‌పై పోవడంతో పరిస్థితి మరింత జటిలమైంది. మంచి ఉపాధ్యాయులను తయారు చేయాలన్న సంకల్పంతో ఏర్పాటైన డైట్ కళాశాల నేడు అధ్యాపకుల కొరతతో సబ్జెక్టులను బోధించే వారు కరువై సమస్యలతో సతమతం అవుతోంది. ఇక విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరమైంది. వున్న నలుగురు అధ్యాపకులతోనే చదువు కొనసాగించాల్సి రావడంతో వారి భవితవ్యం ప్రశ్నార్థకమైంది.

పాఠ్య పుస్తకాలు ఎప్పుడిస్తారు?

మూడు నెలల పరీక్షలు ముగుస్తున్నా జిల్లాలోని వివిధ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పూర్తిగా అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఆయా తరగతుల విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందజేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దాదాపు రెండు లక్షల పుస్తకాల వరకు ఇంకా రావాల్సి వుందంటే విద్యార్థులంటే ప్రభుత్వానికి, అధికారులకు ఎంతటి నిర్లక్ష్యమో అర్థమవుతుంది. బడులు తెరవకముందు అన్ని లక్షలు పుస్తకాలు ఆర్డరు ఇచ్చాం, ఇన్ని లక్షల పుస్తకాలు వస్తున్నాయి అని చెప్పిన విద్యాశాఖ నెలలు గడుస్తున్నా ఇంత వరకు అవసరమైన పుస్తకాలను సరఫరా చేయలేక చేతులెత్తేసింది. దీనిపై ప్రశ్నిస్తే అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్లబుచ్చే అధికారుల మూలంగా

మూడు నెలల పరీక్షలు అయిపోయాయి

పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 46 మండలాల్లోనూ ఇదే పరిస్థితి. ఒక తరగతికి వస్తే మరో తరగతికి రాక, ఒక పుస్తకం అందితే ఇంకో పుస్తకం అందక విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా పెద్ద తరగతులు చదివే విద్యార్థులు అరకొర పుస్తకాలతో విద్యాభ్యాసం చేయలేక కన్నీళ్ల పర్యంతం అవుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పుకొనే పాలకులు, అధికారులు పాఠ్య పుస్తకాలను పూర్తిగా అందించడంపై తగిన శ్రద్ధ వహించకపోవడంతో అన్ని పుస్తకాలు అందక, విద్యార్థుల తల్లితండ్రులకు జవాబు చెప్పలేక పోతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నప్పటికీ వారు చెప్పిన పాఠాలు విని చదువుకొనేందుకు పుస్తకాలు లేకపోవడం బాధాకరం. జిల్లా అధికార యంత్రాంగం ఈ విషయమై పట్టీపట్టనట్లు ఉండడం వీరి వ్యవహారశైలిని లోకానికి తెలియజేస్తుంది.

నిత్యావసరాలు మళ్లీ పెరిగాయి

వ్యాట్ పెంపే కారణం



పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న ప్రజలపై ప్రభుత్వం వ్యాట్ శాతాన్ని పెంచి మరింత భారం మోపింది. నిత్యావసర వస్తువులతోపాటు పలు వస్తువులపై పన్ను శాతాన్ని పెంచడంతో ప్రజలు లబోదిబోమంటున్నారు. గతంలో వున్న పన్ను చెల్లింపు విధానాన్ని సవరించి 2005లో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) విధానాన్ని అమలులోకి తీసుకవచ్చింది. ఇందులో వస్తువులు, వ్యాపారులను కేటగిరీలుగా విభజించి ఒక శాతం, నాలుగు శాతం, 12.5 శాతం పన్ను విధిస్తోంది. నిత్యావసర వస్తువులు, ప్లాస్టిక్, ఫర్నీచర్ తదితరాలపై నాలుగు శాతం పన్ను విధిస్తుండేవారు. ఈ పన్ను శాతాన్ని నాలుగు నుంచి ఐదు శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ప్రజలపై 30 కోట్ల రూపాయల మేర అదనపు భారం పడుతుంది. జిల్లాలో మొన్నటివరకు నాలుగు శాతం పన్నుతో ఏడాదికి 100 కోట్లువున్న పన్నుల రాబడి ఐదు శాతం కారణంగా 120 కోట్లకు పెరిగింది. వస్తువుల ధరలు పెరిగి సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు కుటుంబ పోషణ కష్టమై నానా అగచాట్లు పడుతున్న పరిస్థితుల్లో పన్ను శాతాన్ని పెంచడం వల్ల మరింతగా వారి బ్రతుకులపై భారం పడుతోంది. ఇప్పటివరకు ఒక కుటుంబం షుమారుగా 80 నుంచి 100 రూపాయలు చెల్లిస్తుండగా ఇకపై ఈ మొత్తం 150 రూపాయల వరకు చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

మద్యం విక్రయాలు పెంచాలి!



నిషాలో నెల్లూరీయులు మునగాలి.

జిల్లావ్యాప్తంగా మద్యం విక్రయాలు మరింత పెంచాలని ఆ శాఖాధికారుల్నుంచి ఆదేశాలందాయి. ఇటీవల నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చిన ఎక్సైజ్ కమిషనర్ నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు ప్రతి అధికారికి టార్గెట్ నిర్ణయించారని ప్రచారం జరుగుతోంది. రానున్న మూడు నెలల కాలంలో మద్యం విక్రయాలు కొంత తగ్గే అవకాశముంది. ఈ క్రమంలో ఎక్సైజ్‌శాఖ కమిషనర్ జిల్లాకు రావడం, మద్యం విక్రయాలు పెంచాలని టార్గెట్ నిర్ణయించడంపై ఆ శాఖాధికారులు ఆందోళన చెందుతున్నారు. బార్లు, షాపుల నిర్వాహకులపై మద్యం విక్రయాలు పెంచాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. వ్యాపారం జరిగినా జరక్క పోయినా నిర్ణయించిన టార్గెట్ ప్రకారం ముందుగా డిడిలు చెల్లించి మద్యం సరఫరా చేయించుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు కొందరు వాపోతున్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు ఎక్సైజ్ అధికారులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అనంతవరంలో మరణ మృదంగం!

దగదర్తి మండలం అనంతవరం గ్రామంలో నెలకొల్పిన ఆస్పత్రుల వ్యర్థాలు నిర్మూలించే పరిశ్రమ మూలంగా గ్రామస్తులకు వింతవ్యాధులు సోకుతున్నాయి. ఇప్పటికే నలుగురి ప్రాణాలు అనంతవాయువుల్లో కలసిపోయాయి. ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు ఈ గ్రామాన్ని సందర్శించిన అధికారి, రాజకీయ నాయకుడు లేకపోవడం గమనార్హం.



అనంతవరం జనాల ప్రాణాలు తీస్తున్న కర్మాగారం.

ఆ గ్రామంలో ఇప్పటికే నలుగురు క్యాన్సర్ వ్యాధితో మరణించారు. మరి కొందరు వివిధ వింత వ్యాధుల బారినపడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ప్రజలకు వ్యాధులు సోకడానికి ప్రధాన కారణం ఆ గ్రామ సమీపంలో నిర్మించిన వ్యర్థ పదార్థాలను నిర్మూలించే పరిశ్రమ అని గ్రామస్తులు ముక్త కంఠంతో చెబుతున్నారు.

వివరాల్లోకెళ్తే... దగదర్తి మండలంలోని అనంతవరం గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం వ్యర్థ పదార్థాలను నిర్మూలించే పరిశ్రమను ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ ఏర్పాటుచేసిన పరిశ్రమకు నెల్లూరు, కావలి, ఒంగోలు తదితర ప్రాంతాల్లోని ఆసుపత్రుల నుంచి వ్యర్థాలను తీసుకొస్తుంటారు. ఈ వ్యర్థాలను పరిశ్రమలో పూర్తిగా నిర్మూలించి వాటి బూడిదను నిల్వ చేస్తుంటారు. ఒక్కో దఫా అధిక శాతంలో వ్యర్థాలను వాహనాల్లో తీసుకువచ్చి నిల్వ చేస్తుంటారు. ఇలా చేయడం వలన భరించరాని వాసన వస్తుంటుంది. ఈ పరిశ్రమకు సమీపంలో ఉప్పరపాళెం, దామవరం, పల్లెపాళెం తదితర గ్రామాలు వున్నాయి. పరిశ్రమ నుంచి వచ్చే దుర్వాసన భరించలేకున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

గత మూడు సంవత్సరాలుగా నడుస్తున్న ఈ పరిశ్రమ కారణంగా నలుగురికి క్యాన్సర్ వ్యాధిసోకి మరణించినట్లు గ్రామస్తులు చెప్పారు. తొలుత అనారోగ్యాలు ఈ పరిశ్రమ వల్ల కాదని భావించిన వారు ఆ తర్వాత తెలుసుకొని పరిశ్రమ పనిచేయకుండా అడ్డుకున్నారు. అయితే నిర్వాహకులు ఎవరికీ పరిశ్రమ వల్ల ఇబ్బంది వుండదని క్యాన్సర్ సోకేందుకు, పరిశ్రమకు సంబంధంలేదని నమ్మబలికారు. వీరి మాటలు విశ్వసించని వారు పలువురు వైద్యులను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పరిశ్రమలో నిల్వ వుంచిన వ్యర్థాల కారణంగా వ్యాధులు వ్యాపిస్తున్నాయన్న నిర్ధారణకు వచ్చారు.

అనుమతి ఎలా ఇచ్చారు?

అనంతవరం గ్రామ సమీపంలో ఆసుపత్రుల నుంచి తీసుకొచ్చే వ్యర్థాలను నిర్మూలించే పరిశ్రమ ఏర్పాటుకు ఎలా అనుమతి వచ్చిందన్న దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయితీ దగ్గర నుంచి కాలుష్య నియంత్రణ మండలి అధికారుల వరకు వివిధ దశల్లో పరిశీలన చేయాల్సి వుంటుంది. అధికారులు సరైన పరిశీలన చేయకుండానే పరిశ్రమ ఏర్పాటుకు అనుమతిచ్చినట్లు కనిపిస్తుంది. ఈ పరిశ్రమ కారణంగా తలెత్తే సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతోపాటు ఇతర శాఖలకు చెందిన ఏ ఒక్కరు కూడా ఆ పరిశ్రమ వైపు కన్నెత్తి కూడా చూడలేదు.

గ్రామ పంచాయితీ కార్యదర్శి నుంచి మండల తహశీల్దార్ వరకు ఫ్యాక్టరీ కారణంగా మృత్యువాత పడుతున్న సంగతి తెలిసినా ఇప్పటివరకు బాధితులను పరామర్శించిన దాఖలాల్లేవు. అనంతవరం గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు పెద్దగా వెలుగులోకి రాకపోవడంతో అధికార యంత్రాంగం స్పందించలేదన్న అభిప్రాయం వుంది. తొలుత ఒంగోలుకు చెందినవారు ఈ పరిశ్రమను నెలకొల్పగా ఆ తర్వాత నెల్లూరుకు చెందిన వారు కొనుగోలు చేసి నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు అంటున్నారు.

సబ్బుల పరిశ్రమ పేరుతో నిర్మాణం

ఈ ప్రాంతంలో వ్యర్థాలను నిర్మూలించే పరిశ్రమ ఏర్పాటుచేసే సమయంలో ప్రజలు ప్రశ్నిస్తే సబ్బుల తయారీ పరిశ్రమను నిర్మిస్తున్నామని నిర్వాహకులు చెప్పారని గ్రామస్తులు తెలిపారు. సబ్బుల తయారీ పరిశ్రమలో స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ కూడా అప్పట్లో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పరిశ్రమ ప్రారంభించిన తర్వాతనే అసలు విషయం బయట పడిందంటున్నారు. గ్రామంలో పెద్దగా చదువుకోని వారు అధిక సంఖ్యలో వున్నారు.

గ్రామంలోని కొందరు పెద్దలు పెద్దగా దీని గురించి పట్టించుకోకపోవడం వల్ల మూడు సంవత్సరాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. వ్యర్థాల కారణంగా ఏర్పడే ప్రమాదం గురించి తెలుసుకొనేలోపు పరిస్థితి చేయి దాటి పోయింది. పది రోజుల క్రితం అనంతవరం గ్రామస్తులు చర్చించుకుని ఈ పరిశ్రమను మూత వేయించాలని నిర్వాహకులపై ఒత్తిడి తెచ్చారు. స్వచ్ఛందంగా మూసి వేయకుంటే తామే మూసేస్తామని ఘాటుగా హెచ్చరించారు.

ఆసుపత్రుల నుంచి తీసుకొచ్చే వ్యర్థాలను నిర్మూలిస్తే పరిశ్రమ నిర్వాహకులకు భారీస్థాయిలో నగదు చెల్లిస్తారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తుండడంతో ఈ పరిశ్రమ నిర్వాహకులు గ్రామస్తులను ఏదో ఒక విధంగా ఒప్పించేందుకు రాజకీయ పైరవీలు చేయిస్తున్నట్లు తెలిసింది. వ్యర్థాలను నిర్మూలించిన అనంతరం వెలువడే బూడిదను నిల్వ చేసేందుకు సరైన స్టోరేజి ట్యాంకు నిర్మాణం చేపట్టలేదు. గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం వల్ల ఆఘమేఘాల మీద ఒక ట్యాంకు నిర్మాణం చేపట్టారు. భారీ వర్షాలు సంభవిస్తే ఈ ట్యాంకులో నిల్వ వుంచిన బూడిదతో నీరు కలుషిత మయ్యే ప్రమాదం వుంది.

ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖాధికారులు గ్రామాన్ని సందర్శించిన పాపాన పోలేదు. గ్రామంలో మరణమృదంగం మ్రోగుతున్నా ఏ పార్టీ నాయకులకూ పట్టడం లేదు.

గత వారం నుంచి ఈ పరిశ్రమలో పగలు పని చేయకుండా రాత్రివేళల్లో కూలీలు పనిచేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి మరికొన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా అనంతవరం గ్రామంలో ఏర్పాటుచేసిన వ్యర్థాలను నిర్మూలించే పరిశ్రమ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

ఫ్యాక్టరీని మూయించాలి!



మా గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన వ్యర్థపదార్థాల ఫ్యాక్టరీని వెంటనే అధికారులు మూయించాలి. ఈ ఫ్యాక్టరీ కారణంగా ఇప్పటికే పలువురు మరణించడం జరిగింది. అధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ గ్రామంలో జరిగిన సంఘటన గురించి పట్టించుకోలేదు. ఫ్యాక్టరీ నిర్వాహకులు మాత్రం కాలయాపన చేస్తున్నారు. ఎవరూ స్పందించకుంటే గ్రామస్తుల సమక్షంలోనే ఫ్యాక్టరీని మూయించాల్సి వుంటుంది.

***బండారు లక్ష్మీ**, అనంతవరం*

మరికొందరు మరణిస్తారు!



వ్యర్థ పదార్థాలను కాల్చి బూడిద చేసే ఫ్యాక్టరీ మూలంగా ఇప్పటికే పలువురు మరణించారు. దీనిని ఇలాగే కొనసాగిస్తే మరికొందరు అనారోగ్యం పాలై మరణించే ప్రమాదం వుంది. గ్రామంలోని ప్రజలు ఎన్నడూలేని విధంగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారు. రాత్రి సమయంలో భరించరాని దుర్వాసన వస్తుంది. ఇంత జరుగుతున్నా ఏ అధికారి కూడా గ్రామాన్ని సందర్శించిన దాఖలాల్లేవు.

***అడపా వరమ్మ**, అనంతవరం*

పరిహారం చెల్లించాలి!



ఫ్యాక్టరీ కారణంగా మరణించిన గ్రామస్తులకు తగిన పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గ్రామంలో అనారోగ్యం పాలైన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించాలి. అంతేకాకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇటువంటి ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

***నన్నారు లక్ష్మీ**, అనంతవరం*



సరస్వతి నిధికి రెండు లక్షల రూపాయల విరాళాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్‌లకు అందిస్తున్న నెల్లూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ల నాయకులు రంగయ్యనాయుడు, కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు.



వెంకటగిరి పోలేరమ్మ జాతరలో జంతు బలులు వద్దంటూ ప్రజలను చైతన్యపరుస్తూ మాట్లాడుతున్న బ్లూ క్రాస్ సంస్థ నిర్వాహకురాలు నటి అమల.



పేద బ్రాహ్మణ ఉన్నత విద్యా సహాయక ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి. ప్రక్కన డాక్టర్ అజయ్‌కుమార్, రాళ్లపల్లి రామసుబ్బారావు, అదనపు జాయింట్ కలెక్టర్ లక్ష్మీకాంతం.




సూళ్లూరుపేట చెంగాళమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డితో పాలక మండలి సభ్యులు.

మంచినీటి సరఫరా అస్తవ్యస్థం!

బుచ్చిమండలంలో అల్లాడుతున్న జనం

బుచ్చిరెడ్డిపాళెం మండలం చుట్టుప్రక్కల 43గ్రామాలలో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా వుంది. 15 పంచాయితీలలో 33 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 33 మంచి నీటి బావులు, 1340 కొళాయిలు వున్నప్పటికీ నీటి సరఫరాలో అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో మంచినీరు సక్రమంగా అందక, కలుషిత నీరు వస్తుండడంతో పలుప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకులను శుభ్రపరచడం, వాల్యుల లీకేజీలను అరికట్టడం, పగిలిన పైపులైన్ల స్థానంలో కొత్తవాటిని అమర్చకపోవడంతో అస్తవ్యస్తంగా తయారైంది మంచినీటి సరఫరా. పెనుబల్లిలో నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. నాగాయగుంట, ఇసకపాలెం, కట్టుబడిపాళెం, వవ్వేరు, రామచంద్రాపురం, మినగల్లు, శాంతి నగర్‌లో ఇదే పరిస్థితి. రంగుమారిన నీరు కొళాయిల్లో వస్తుండడంతో ఆ కలుషిత నీటిని త్రాగలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పేరుకు పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించినప్పటికీ ఎక్కడా పారిశుధ్యం మెరుగుపడిన దాఖలాలు లేవు. 13వ ఆర్థిక సంఘం నిధులు 24.27లక్షల రూపాయలు విడుదలైనప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించలేదు. దీంతో మండల ప్రజలకు రక్షిత మంచినీరు అందడం లేదు. మండల పరిషత్ సమావేశాల్లో గణాంకాలు వివరించే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వాస్తవంగా మంచినీటిని అందించడంలో శ్రద్ధ చూపకపోవడంతో ప్రజలు కలుషిత నీటినే తాగాల్సి వస్తోంది.

అవినీతికి పాల్పడితే చిప్పకూడే గతి!



ఆదాల సందేశం

ప్రభుత్వాన్ని, ప్రజలను దగా చేసి అవినీతికి పాల్పడిన వారికి చిప్పకూడే గతి అని సర్వేపల్లి శాసన సభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నియోజక వర్గంలో వివిధ ప్రాంతాలలో పర్యటించిన ఆయన కొత్తగా మంజూరైన ఫించన్లు, ఆదాల ట్రస్టు ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి ఢోకా లేదన్నారు. నియోజకవర్గంలో ఏర్పాటవుతున్న వివిధ పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు తప్పక అవకాశం కల్పిస్తామన్నారు. దీనికి సంబంధించి ఆయా యజమాన్యాలకు సూచనలిచ్చామన్నారు. ముత్తుకూరులో ఉపాధిశిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ముత్తుకూరు, కృష్ణపట్నంలో వేణుగోపాలస్వామి, సిద్దేశ్వరస్వామి ఆలయాలకు ఏర్పాటైన నూతన పాలకమండలి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ఆలయాలకు 4.3కోట్ల రూపాయల ఆస్తులున్నాయని, వాటిద్వారా ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అవినీతి సొమ్ముతో కోట్లకు పడగలెత్తినా, రత్నఖచిత సింహాసనాలపై కూర్చున్నా చివరకు ఊచలు లెక్కపెట్టాల్సిందే నన్న నిజం సిబిఐ దాడుల ద్వారా ప్రజలకు తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోదూరు దిలీప్‌రెడ్డి, దువ్వూరు సురేంద్రరెడ్డి, కోటేశ్వరరెడ్డి, ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, వాడా వేణుగోపాలరెడ్డి, ఐటిడిఏ పిఓ వెంకటేశ్వర్లు, స్పెషలాఫీసర్లు రవిచంద్ర ప్రసాద్, మురళిమోహన్, ఎంపిడిఓలు సుజాత, సావిత్రమ్మ, తహశీల్దార్ లీలారాణి పాల్గొన్నారు.

రైతాంగం విలవిల

గిట్టుబాటు ధర లేదు - పరిస్థితులు అననుకూలం!

పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, పరిస్థితులు అనుకూలించక జిల్లాలోని రైతాంగం విలవిల్లాడుతోంది. ఇప్పటివరకు ఎలాగోలా వ్యవసాయం చేసిన రైతాంగానికి భూములను నమ్ముకొని ఇకపై సేద్యం చేయడం వృధా అనే నిస్పృహ ఆవరించింది. గత మూడు సంవత్సరాలుగా పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించలేదు. రైతు సంఘాల పోరుకు అధికారులు జిల్లావ్యాప్తంగా 36 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఆ కేంద్రాల ద్వారా చిట్టెడు గింజలు అమ్మిన దాఖలాలు లేవు. ఈ ఏడాది రెండోకారు రబీలో లక్షా 50వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. 50వేల ఎకరాల్లో సాగు చేయలేదు. ఎవరికివారు పంట విరామం ప్రకటించుకొన్నారు. రైతులు 1010 లావులు సాగు చేశారు. 1010 రకం 8750 రూపాయలకు కొనుగోలు చేయాల్సి వుండగా 8వేల రూపాయలకు కొంటున్నారు. ప్రభుత్వ ప్రకటనల ప్రకారం క్వింటాలుకు సాధారణ రకం 1000 రూపా యలు, గ్రేడ్ 'ఏ' రకం 1030కి కొనుగోలు చేయాల్సి వుండగా అదెక్కడా అమలు కావడం లేదు. నెల్లూరు డివిజన్‌లో తొమ్మిది కొనుగోలు కేంద్రాలు, గూడూరులో 11, కావలిలో 16 కేంద్రాలు ఏర్పాటుచేసినా 5వేల టన్నులు కొనుగోలు చేసేందుకు గగనమైంది. 2009కు ముందు పుట్టి 11వేల రూపాయలు అమ్మగా, తర్వాతి నుంచి దిగజారిపోయింది. దీంతో నష్టపోతున్న రైతులు పంట వేయడం మానుకొన్నారు. కలువాయి మండలం కుల్లూరులో రైతులు పంట వేయలేదు. ఈ పరిస్థితుల్లో రానున్న రోజుల్లో రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

దొంగలు బాబోయ్ దొంగలు!

- **కంటిపై కునుకులేని కావలి వాసులు**

కావలి పట్టణంలో దొంగతనాలు జోరందుకొన్నాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా దొంగలు ఇళ్లలోకి చొరబడి నగనట్రా దోచుకపోతుండడంతో ప్రజలు భయపడిపోతున్నారు. చివరకు పట్టణంలో తిరిగే మహిళల నుంచి నగలు దోచేస్తున్నారు. పట్టణంలోని పాతవూరుకు చెందిన విద్యార్థిని పాఠశాలకు వెళ్లి వస్తుండగా మధ్యాహ్నం సమయంలో ముగ్గురు యువకులు నగలు లాక్కొని వెళ్లారు. కచ్చేరిమిట్టకు చెందిన ఒక వృద్ధురాలిని బెదిరించి చేతికి వున్న గాజులను, దండను దోచుకున్నారు. మరో విద్యార్థిని కళాశాలకు వెళ్లివస్తుండగా ఇలాగే నగలు అపహరించారు. ఇలాంటి ముఠాలుసంచరిస్తూ రోజురోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నా స్థానిక పోలీసులు గట్టి నిఘా చర్యలు చేపట్టడంలో విఫలమౌతున్నారు. మొత్తం మీద దొంగతనాల జోరుతో పట్టణ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాపోయింది.

సైకిళ్లు తుప్పపట్టి పోయాయి

ప్రభుత్వం పంపిణీ చేసిన సైకిళ్లు విద్యార్థులకు అందక గత ఎనిమిదేళ్లుగా వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ వున్న పరిస్థితి మర్రిపాడు మండలంలో చోటు చేసుకొంది. బాలికలకు ప్రయోజనం కలిగించాలన్న ఉద్దేశ్యంతో మండలంలోని విద్యార్థినులకు దాదాపు 43 సైకిళ్లను మంజూరు చేశారు. వీటిని పంపిణీ చేయడంలో అధికారులు తగిన శ్రద్ధ పెట్టకపోవడంతో ఎనిమిదేళ్లుగా ఒక్క సైకిల్ కూడా సంబంధిత బాలికలకు అందకుండా పోయింది. ఈ సైకిళ్లను వుంచేందుకు వసతులు లేకపోవడంతో సమీపంలోని ప్రాథమిక పాఠశాలకు తరలించి చేతులు

ప్రభుత్వ పథకానికి పాతరేసిన అధికారులు

దులుపుకొన్నారు అధికారులు. దాంతో సైకిళ్ల గురించి పట్టించుకొనే వారు లేకపోవడంతో ఎన్ని సైకిళ్లు పోయాయి, ఎన్ని మిగిలి వున్నాయి అనేది తెలీకుండా పోయింది. వున్న సైకిళ్లు తుప్పుపట్టి ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడింది. పాఠశాలకు తిక్కవరం, పల్లవోలు, ఇర్లపాడు, ఖాదర్‌పూర్, సన్నువారిపల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చే బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున దీనిని దృష్టిలో వుంచుకొని ఇప్పటికైనా ఆ సైకిళ్లకు మోక్షం కల్గించాలని పలువురు కోరుకొంటున్నారు.

బట్టలుతకడం కష్టంగా వుంది!

ముత్తుకూరు మండలంలోని పలుగ్రామాల్లో దోబీఘాట్లు లేక రజకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం దోబీ ఘాట్ల ఏర్పాటు గురించి పట్టించుకోకపోవడంతో పలు ప్రాంతాల వారు గుడ్డలు ఉతికేందుకు దూర ప్రాంతాలకు వెళ్లి వాగులు, వంకలపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నీరు నిల్వ వుంటే చెరువులు, కుంటల వద్ద తమ కులవృత్తి చేసుకొనే రజకులు వర్షాభావం, నీటి కొరత ఏర్పడడంతో తీవ్ర ఇక్కట్లు పడాల్సి వస్తోందని వాపోతు

ముత్తుకూరు రజకుల ఆవేదన

న్నారు. విధిలేని పరిస్థితుల్లో మురికి గుంటల వద్ద ఉతకడం వలన అంటువ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందుతున్నారు. మండలంలో దోబీఘాట్‌లు ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు తమ సమస్య విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామాల పరిధిలో దోబీఘాట్‌లు ఏర్పాటు చేసి తమ కుటుంబ పోషణకు కష్టం కలుగకుండా కులవృత్తి చేసుకొనేలా చూడాలని విన్నవించుకొంటున్నారు రజకులు.

పేరుకే ఆస్పత్రి!

నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రి పరిస్థితి దారుణంగా తయారైంది. ఇక్కడకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు అందుబాటులో వుండరు. ఎప్పుడు వస్తారో తెలీదు. ఆస్పత్రి సిబ్బంది అయితే డబ్బులు ముట్టచెప్పందే కనీసం చిన్నచిన్న వైద్యసేవలు అందించడం లేదు. చివరకు శవాలకు పోస్టుమార్టం నిర్వహించాలన్నా పైసలు ఇవ్వాల్సిందే. లేదంటే రోజుల తరబడి శవాలను పట్టించుకోకుండా వదిలేస్తుండడంతో బంధువులు బాధ వర్ణనాతీతం. వైద్యులను అడిగితే అంతా మాకు కుదిరినపుడు చేస్తాం లేదంటే లేదు. ఏమి చేస్తారో చేసుకోండని

నాయుడుపేట ప్రభుత్వాస్పత్రిలో వైద్య సేవలు మృగ్యం!

నిర్లక్ష్యంగా సమాధానం చెప్తుండడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆస్పత్రి తనిఖీకి వచ్చిన వైద్యశాఖ డైరెక్టర్ సైతం ఇక్కడి పరిస్థితిని గమనించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. పెళ్లకూరు మండలంలో ఒక వ్యక్తి స్కూటర్ ప్రమాదానికి గురై మరణిస్తే డబ్బులు ఇవ్వందే పోస్టుమార్టం చేయమని ఖరాఖండీగా చెప్పారట. సాయంత్రం వరకు అలాగే వుంచితే చివరకు చేసేది లేక బాధితులు 5వేల రూపాయలు ఇస్తే అప్పుడు పోస్టు మార్టం చేశారట ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఆస్పత్రిని గాడిలో పెట్టాల్సి వుంది.

స్మగ్లింగ్‌కు సహకారులు పోలీసులే!

● ఎర్రచందనం స్మగ్లర్లు చెప్పిన నిజం

కలువాయి మండలంలో పట్టుబడ్డ ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసు విచారణలో తమకు సహకరించే పోలీసుల పేర్లు బయటపెట్టడం సంచలనం కల్గించింది. గత కొంతకాలంగా ఈ ప్రాంత స్మగ్లర్లకు, పోలీసులకు మధ్య రహస్య ఒప్పందం కుదిరిన సంగతిపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. తమకు వాటాలు ముట్టజెప్తుండడంతో చూసీచూడ నట్లు పోలీసులు వ్యవహరిస్తుండడంతో ఎర్రచందనం అక్రమ రవాణా జోరందుకొంది. దీనిపై గతంలో ఎస్ఐగా పనిచేసిన రసూల్‌ఖాన్‌పై వేటు పడింది. ఈ పరిస్థితుల్లో ఇటీవల ఒక ముఠా పోలీసులకు చిక్కింది. ఇన్‌ఛార్జ్ ఎస్ఐ విచారించగా దాచివుంచిన 15 ఎర్రచందనం దుంగలను, 50వేల రూపాయలను స్వాధీనం చేసుకొన్నారు. దొరికిన స్మగ్లర్లు బ్రహ్మణపల్లి, ఉయ్యాలపల్లి గ్రామాల వారే కాక చెన్నై రెడ్ హిల్స్‌కు చెందిన వారు వున్నారు. వీరు విచారణలో గత ఎస్ఐ రసూల్‌ఖాన్‌తో పాటు, కానిస్టేబుల్, హోంగార్డు తమకు సహకరించారని చెప్పారట. వారికి అధికమొత్తంలో కమీషన్లు ముట్టజెప్పామని చెప్పడంతోపాటు, వారి ఫోన్ నెంబర్లు తెలిపారట. ఎస్ఐ బదలీ అయినా ఇంకా కొందరు సిబ్బంది స్మగ్లర్లకు సహకరిస్తుండడం బట్టబయలైంది. స్మగ్లర్ల నోటి నుంచి నిజాలు వెల్లడైన తర్వాతైనా ఎస్పీ స్పందించి అలాంటి సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే స్మగ్లింగ్‌ను అరికట్టలేరు.



కలువాయిలో పోలీసులకు పట్టుబడ్డ ఎర్రచందనం స్మగ్లర్లు.

రోడ్డున పడితే కాని సమస్య పరిష్కరించరు!

● ఉదయగిరి పోలీసుల తీరంతే!

మహిళలను వేధిస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంతో సిఐ కార్యాలయం ఎదుట మహిళలు ధర్నాకు దిగిన ఘటన ఉదయగిరిలో జరిగింది. దుత్తలూరు మండలం నందిపాడుకు చెందిన ఖాజాబీ అదే గ్రామానికి చెందిన నాయబ్ రసూల్ అనే టైలర్ వద్దకు కుట్టు నేర్చుకొనేందుకు వెళ్లేది. ఆమెను ఆ వ్యక్తి లైంగిక వేధింపులకు గురి చేస్తూ, ఫోన్లో అసభ్యకరంగా మాట్లాడుతూ వేధిస్తుండడంతో పలుమార్లు గ్రామస్తులకు చెప్పడంతో వారు అతన్ని హెచ్చరించి వదిలేశారు. ఈ పరిస్థితుల్లో ఖాజాబీకి వివాహం జరిగింది. పెళ్లయిన ఆమెను రసూల్ తన పద్ధతి మార్చుకోక తిరిగి వేధింపులకు గురి చేస్తుండడంతో అతనికి దేహశుద్ధి చేసిన పెద్దలు పోలీసులకు అప్పగించారు. అతనిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆగ్రహించిన స్థానికులు, బాధితురాలి బంధువులు పెద్దసంఖ్యలో సిఐ కార్యాలయం వద్దకు చేరుకొని న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు. అధిక సంఖ్యలో మహిళలు స్టేషన్ వద్దకు చేరుకొని నిరసన తెలపడంతో సమాచారం అందుకున్న సిఐ వచ్చి వారికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మొత్తం మీద బాధితురాలికి న్యాయం చేయడంలో పోలీసులు తగిన విధంగా వ్యవహరించకపోవడం విమర్శలకు తావిచ్చింది.

● కృష్ణపట్నంలో

తిష్టవేసిన సమస్యలు!

పేరుకే పోర్టు వుంది - గ్రామంలో గబ్బే!


ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పంచాయితీలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈ ప్రాంతంలో పోర్టు వచ్చి అభివృద్ధి చెందుతున్నా పంచాయితీలో సమస్యలు మాత్రం తీరడం లేదు. నాలుగు వేల జనాభా వున్న ఈ ప్రాంతంలో వసతులు అంతంత మాత్రంగానే వున్నాయి. రోడ్లన్నీ దారుణంగా దెబ్బతినిపోయాయి. వీధి దీపాలు వెలగక చాలాకాలం అవుతున్నా పట్టించుకొనేవారే లేకుండా పోయారు. కాలువలన్నీ చెత్తా చెదారాలతో నిండి పోయి శుభ్రపరిచేవారులేక మురుగునీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో గ్రామంలో నడవాలంటేనే చెత్తకుప్పలు, మురుగునీటిని దాటుకొంటూ దుర్గంధాన్ని భరిస్తూ వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. పారిశుధ్యం క్షీణించడంతో అంటురోగాలు ప్రబలుతున్నాయని, త్రాగునీరు కలుషితం అవుతున్నదని ప్రజలు తమ గోడు వెళ్లబోసుకొంటున్నారు. మంచినీటి కోసం గోపాలపురంలో ఏర్పాటుచేసిన బోర్లు నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను చక్కదిద్దాలని, మంచినీటిని అందించాలని, వివిధ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుకొంటున్నారు.

అద్దికివ్వరా?

వెంకటగిరిలో వృధాగా షాపింగ్ కాంప్లెక్స్‌లు


వెంకటగిరి పట్టణంలో గల వాణిజ్య సముదాయాలు నిరుపయోగంగా వుంటున్నాయి. షాపులను అద్దెకివ్వడం ద్వారా మునిసిపాలిటీకి ఆదాయం పెరిగే అవకాశం వున్నా ఆ దిశగా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు వృధాగా మారడంతో పాటు ఆలనాపాలనా లేక శిథిలావస్థకు చేరుకొంటున్నాయి. ఎస్సీ కార్పొరేషన్ నిర్మించిన దుకాణాల సముదాయం ఏళ్ల తరబడి అతీగతి లేకుండా వుంది. 1985లో దీనిని నిర్మించినప్పటికీ ఎవరికీ అద్దెకు ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా మారాయి. బందెలదొడ్డి వీధిలో నిర్మించిన అంగళ్ల పరిస్థితి అంతే. ప్రస్తుత పరిస్థితిలో మునిసిపాలిటీగా మారిన తర్వాత వెంకటగిరి పట్టణానికి షాపింగ్ కాంప్లెక్స్‌ల అవసరం ఎంతైనా వుంది. అలాంటిది వున్న వాటిని వినియోగంలోకి తేకపోవడంతో వీటి లక్ష్యమే దెబ్బతింటున్నది. ఇప్పటికైనా అధికారులు లక్షలు వెచ్చించి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లను వాడుకలోనికి తీసుకొని రావడంతోపాటు ఆదాయం పెంచుకొనే మార్గాలను అన్వేషించాల్సి వుందని పట్టణ ప్రజలు కోరుకొంటున్నారు.

శంకర్రావుతో కిరణ్ పరేషాన్



రోజుకో ఆరోపణ... పూటకో విమర్శ... గంటకో హెచ్చరిక... వారానికో ఫిర్యాదు... ఇదీ చేనేత మంత్రి శంకర్రావు టైమ్ టేబుల్. శంకర్రావు కత్తికట్టిన వారి జాబితాలో ఇప్పుడు సాక్షాత్తు ముఖ్యమంత్రి కిరణ్ కూడా చేరిపోయాడు. తెలంగాణ గొడవలతో సతమతమవుతున్న కిరణ్‌కు శంకర్రావు చెవిలో జోరీగలా మారాడు. సందట్లో సడేమియాలా శంకర్రావు చేస్తున్న ఆరోపణలు, విసురుతున్న బురదను వదిలించుకోటానికి కిరణ్ నానా తంటాలు పడుతున్నాడు. తాను అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతుంటే కిరణ్ మాత్రం వెనకేసుకొస్తున్నాడని శంకర్రావు చేసిన ఆరోపణ కిరణ్‌ను ఇబ్బందులకు గురి చేస్తోంది. తన సామాజిక వర్గం అన్న కారణంతో జగన్‌ను వెనకేసుకువస్తున్నాడని, ఢిల్లీలో పైరవీలు చేసి జగన్‌పై దాడుల్ని నిలుపుతున్నాడని శంకర్రావు కనపడిన వారికల్లా చెబుతున్నాడట. తన మంత్రివర్గంలోని మంత్రే ఇలా బహిరంగంగా రోడ్డెక్కటం కిరణ్‌కు మింగుడు పడటం లేదు. పోనీ సాహసించి శంకర్రావుపై చర్య తీసుకుందామంటే అతని సామాజిక వర్గం అడ్డొస్తోందట. పాపం కిరణ్!!

జగన్‌కు పవార్ అండ




జగన్‌కు కేంద్రమంత్రి శరత్‌పవార్ అండగా నిలిచాడా? అందుకే జగన్ ఆస్తులపై సిబిఐ దాడిని తగ్గించిందా? వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు మాత్రం అవుననే అంటున్నాయి. జగన్ ఇటీవలి ఢిల్లీ పర్యటనలో శరత్‌పవార్ అండగా వుంటానని హామీ ఇచ్చారట. అంతే కాదు వెంటనే పావులు కదిపి ఢిల్లీ పెద్దల్ని ఒప్పించి మరీ దాడుల్ని ఆపించారట. 2014 నాటి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలవాలన్నా... రాహుల్ ప్రధాని కావాలన్నా జగన్‌ను కలుపుకుపోవాల్సిన అవసరముంటుందని పవార్ నచ్చజెప్పాడట. ఈ పరిణామాల అనంతరమే జగన్ హడావుడిగా ఓ జాతీయ టివీ ఛానల్‌కు ఇంటర్వ్యూనిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో యుపిఎ ప్రభుత్వానికి మద్దతునిస్తుందని ప్రకటించాడు. దీంతో సిబిఐను నెమ్మదించాల్సిందిగా కేంద్రం పెద్దల నుంచి ఆదేశాలందాయట. జగన్‌పై దాడుల్ని తాత్కాలికంగా నిలిపేసి గాలిపై దృష్టి పెట్టింది సిబిఐ. జగన్ మాత్రం ప్రస్తుతం తాపీగా కోస్తా ప్రాంతంలో ఓదార్పులో లీనమయ్యాడు.

సీమస్యల్లో 'దసరా'



ప్రతీ ఏటా దసరా సెలవుల కోసం ఎదురు చూసే విద్యార్థులు, ఉద్యోగులకు ఈ సంవత్సరం మాత్రం 'చేదు' అనుభవాన్ని మిగుల్చుతోంది. దసరా సెలవులకు ముందే తెలంగాణ ఉద్యమం ఉధృతి కావడం, బస్సులు, రైళ్లబంద్ కావడంతో పండుగ సెలవుల్లో ఎటూవెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం మాత్రం పాఠశాలలకు కాస్తంత ముందుగానే సెలవుల్ని ప్రకటించినా ఉపయోగం లేకుండా పోయింది. ఒక ప్రక్క రవాణా బంద్... మరోప్రక్క కరెంట్ బంద్‌తో ఈసారి దసరా సమ్మెచేస్తోందా అన్నట్లుంది. ఏం చేస్తాం... రోజులు బాగోలేకపోతే!!


కిరణ్ చుట్టూ అన్నీ సమస్యలే!



కిరణ్‌రెడ్డి ఏ మూహూర్తంలో సిఎం కుర్చీ ఎక్కాడోగానీ అన్నీ సమస్యలే. ప్రస్తుతం తెలంగాణ గొడవతో సతమతమవుతున్నాడు. సొంత క్యాబినెట్లోని తెలంగాణ మంత్రులే కిరణ్‌కు సమస్యగా మారారు. తెలంగాణ రాష్ట్రం కోసం పదవులకు రాజీనామా చేసిన మంత్రులు సచివాలయం ప్రక్కకు కూడా రావడం లేదు. అవసరమైన ఫైళ్లపై మాత్రం గుట్టుచప్పుడు కాకుండా సంతకాలు పెడ్తున్నారు తప్ప తమ శాఖల పట్ల బాధ్యత వహించడం లేదు. సిఎం కిరణ్‌కు సలహాలనివ్వడం కాకుండా సమస్యల్ని సృష్టిస్తున్నారు. చుట్టూ ముసురుకుంటున్న సమస్యల నుంచి కిరణ్ ఎలా బయటపడతాడో పాపం!!

ట్రంకురోడ్డు ముచ్చట్లు

నేనేమనను!




కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిని శాసనసభ్యత్వానికి అనర్హుడని ప్రకటిస్తే ఇక్కడ జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయవచ్చన్న ఉద్దేశ్యంతో వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి జనచైతన్య యాత్ర ప్రారంభించాడు. ప్రసన్న చేసిన నిర్వాకాలు ఊరూర తిరుగుతూ చెబుతున్నాడు. ఈ విషయమై ప్రసన్న అతనిపై అగ్గిమీద గుగ్గిలం కావాల్సిందిపోయి నేనేమి అననంటున్నాడు. ఆయన క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో వుండి తెలుగుదేశం అభ్యర్థిగా నా గెలుపుకు అహరహం కృషి చేశాడు. సహాయం చేసిన వాళ్లను ఎలా విమర్శించమంటారు అంటూ ఆనాడు పట్టాభి పార్టీకి చేసిన ద్రోహాన్ని తెలివిగా చెబుతున్న ప్రసన్న రాజకీయ చతురతను జనం చర్చించు కొంటున్నారు.

పెరిగిన దోమలు



నెల్లూరు నగరంలోని పంటకాల్వలలో చెత్తాచెదారం పేరుకపోయి పారుదల లేకుండా పోయింది. వీటివల్ల దోమల సమస్యతో పాటు రాబోయే వర్షాకాలంలో ముంపు సమస్య వస్తుందని భావించిన అదనపు కలెక్టర్ లక్ష్మీకాంతం పూడికతీతకు ఆదేశాలిచ్చారు. పూడిక తీత తర్వాత ఈ పంట కాల్వల చుట్టుప్రక్కల ప్రాంతాలంతా దోమలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. సాయంత్రం ఆరుగంటల నుంచి ఉదయం ఆరుగంటల వరకు పూడిక తీసిన పంటకాల్వల ప్రక్కన కాపురాలు చేసేవారు జాగారం చేయాల్సి వస్తుంది. కాల్వలో చెత్తాచెదారంతో దోమలకు ఊపిరాడక తక్కువగా వుండేవేమో... పూడిక తీశాక విశాలంగా స్థలం, మురుగు నీళ్ల మధ్య తమ సంఖ్యను వేనకు వేలు పెంచుకొంటున్నాయని భావించక తప్పని పరిస్థితి.

మనమేం చేయలేమా?



తెలంగాణా కోసం ఆ ప్రాంతీయులు చేస్తున్న పోరాటాన్ని సీమాంధ్రులు పెద్దగా పట్టించుకొనేవారు కాదు. ఈ ప్రాంత, ఆప్రాంత రాజకీయ నాయకులు చేసే చిత్ర విచిత్ర ప్రకటనలు చూసి నవ్వుకొనేవారు. కాని ప్రస్తుతం జరుగుతున్న సర్వజనుల సమ్మెతో సింగరేణి గనులలో బొగ్గు తవ్వకం ఆగి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి బాగా పడిపోయింది. దీని మూలంగా గ్రామాల్లో పగలు మొత్తం, మండల కేంద్రాల్లో ఆరుగంటలు, పట్టణాలు, సిటీల్లో నాలుగుగంటల విద్యుత్ కోత విధించడం సీమాంధ్రుల్లో బాగా చర్చ జరుగుతుంది. తెలంగాణాలో సకల జనుల సమ్మెతో మనకు కరెంట్ కష్టాలా? ఈ సమ్మె ఇంకా కొనసాగితే కోతలు ఇంకా పెరుగుతాయా? వాళ్లు మనల్ని ఇలా ఇబ్బంది పెడితే... మనమేమి చేయలేమా అన్న చర్చ ట్రంకురోడ్డులో ప్రతి సాయంత్రం జోరుగా జరుగుతుంది. అయినా ఈ విషయంలో మనమేం చేయలేని పరిస్థితే ప్రస్తుతం మనముందుంది.

ఎందరు రాంబాబులో...



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కేవలం తన నోటితోనే గుర్తింపు పొందిన నేత అంబటి రాంబాబు. ఆయన ఓ యువతితో ఫోన్‌లో జరిపిన సంభాషణపై 'ఎబిఎన్ ఆంధ్రజ్యోతి' ఛానల్ వార్తను ప్రసారం చేసింది. ఇది రాష్ట్ర వ్యాపితంగా సంచలనమయ్యింది. నెల్లూరులో వివిధ పార్టీల నేతలుగా వుంటూ మహిళలతో ఫోన్లలోనూ, బహిరంగంగా సంబంధ బాంధవ్యాలు నడిపే రాంబాబులు ఎందరో వున్నారు. వీరిపై కూడా ఇటువంటి స్టింగ్ ఆపరేషన్లు ఏదో ఒక మీడియా చేస్తే బాగుంటుందని ట్రంకురోడ్డు టాక్.

ఆధార్‌పై ఎగబడిన జనం



కొత్తకవింత... పాతొక రోత అన్నట్లుంది కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆధార్ కార్డుల పంపిణీ వ్యవహారం. పత్రికలు, టివీల్లో ఆధార్‌కార్డుల ఆవశ్యకతను నొక్కి వక్కాణించడంతో నెల్లూరు నగరంలోని జనం ఆధార్‌కార్డుల జారీ కేంద్రానికి బారులు తీరుతున్నారు. ముందుగా తమ కుటుంబ వివరాలన్నీ ఇచ్చి వస్తున్నారు. ఆ తర్వాత ఫోటోగ్రఫీ కార్యక్రమానికి తేదీని కార్డులు జారీచేసే వారు. పోస్టులో పంపుతుండగా దానికి హాజరవుతున్నారు. బయట ప్రాంతాల్లో వుండి చదువుకొంటున్న కుటుంబసభ్యులను ఈ తేదీ పిలిపించి మరీ కేంద్రాల వద్ద ఉదయం 9గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు తమ వంతు కోసం నిరీక్షిస్తున్నారు. మధ్య తరగతి, ఉన్నత తరగతి ప్రజలు ఆధార్ కార్డులు పొందడంలో ముందుండడం ట్రంకురోడ్డులో చర్చనీయాంశమయ్యింది.

అంగరంగ వైభవంగా సుబ్బరామరెడ్డి జన్మదినం!

- గానకోకిల పి.సుశీలకు విశ్వవిఖ్యాత సంగీత కళాసరస్వతి బిరుదు ప్రదానం
- వయోలిన్ విద్వాంసులు రామస్వామికి స్వర్ణకంకణ పురస్కారం.
- దేశంలోని దైవారాధకుల సత్కారం, ధర్మసమ్మేళనం.
- మానవసేవలో దైవాన్ని సందర్శించాలన్న సుబ్బరామరెడ్డి.



నటి వాణిశ్రీ, గాయనీమణులు వాణీ జయరాం, పి.సుశీల, జానకి, రామస్వామికి సన్మానం చేస్తున్న సుబ్బరామరెడ్డి

రామాయణం వున్నంతకాలం వాల్మీకి బ్రతికే వుంటాడు. తాజ్‌మహల్ వున్నంత కాలం షాజహాన్ జీవించి వుంటాడు. భాష ఉన్నంత కాలం షేక్‌స్పియర్, శ్రీశ్రీ వంటి వారు సజీవంగా వుంటారు. రాగాలాపన జరిగినంత కాలం తాన్‌సేన్, సుబ్బలక్ష్మి, ఘంటసాల వంటి వారు కళ్ల ముందు కదలాడుతూ వుంటారు. అనంత కోటి మానవులలో ఈ కొద్ది మందికి మాత్రమే ఈ భాగ్యం దక్కడానికి కారణం తమ జీవిత కాలంలో తమ జన్మ సార్థకం చేసుకోవడం.

ఈ స్థాయిలో కాకపోయినా తన శక్తిమేర తన జన్మను సార్థకం చేసుకోవాలన్నది తిక్కవరపు సుబ్బరామరెడ్డి ఆశ, ఆకాంక్ష. ఆశపడి ఊసులాడడంతో సరిపెట్టడం ఆయన తత్వం కాదు. తానను కొన్న లక్ష్యం కోసం అలుపు ఆయాసం లేకుండా శ్రమించడం ఆయనకలవాటు. సమాజానికి సేవ చేయడం ద్వారా, ఆధ్యాత్మికతత్వాన్ని ఆచరించడం ద్వారా, తనకున్న సంపదను సేవా కార్యక్రమాలకు వినియోగించడం ద్వారా, కళాకారులను ప్రోత్సహించడం ద్వారా, కళామాతకు శాశ్వత ఆవాసాలు నిర్మించడం ద్వారా, మఠాధిపతులను పూజించడం ద్వారా, సజ్జన సాంగత్యం ద్వారా తన జన్మను సార్థకం చేసుకోవడానికి అనునిత్యం ప్రయత్నిస్తూనే వుంటాడు సుబ్బరామరెడ్డి. అందుకోసం తన పూర్తి కాలాన్ని వినియోగిస్తూ వుంటాడు.

సుబ్బరామరెడ్డి జీవన సరళి చిత్రమైనది. తొలివేకువన గాయత్రీ మంత్రం జపిస్తాడు, మలిసంధ్యలో ఫైవ్ స్టార్ పార్టీలలో పాల్గొంటాడు. సోనియా గాంధీకి నమ్మకస్తుడైన రాజకీయ వాదిగా మంత్రి పదవులు పొందుతాడు, శ్రీదేవితో సినిమాలు తీసి కళాపోషణ చేస్తాడు. అంబానీ భుజం మీద చెయ్యివేస్తాడు. అమితాబ్ బచ్చన్‌కు ఆతిథ్యం ఇస్తాడు. తెలివైన పారిశ్రామికుడిగా కోట్ల రూపాయల వ్యాపారం చేస్తాడు, చేతికి ఎముకలేని దాన గుణంతో వ్యవహరిస్తాడు. సాయంత్రం విందు వినోదాలతో కుషీగా కన్పడుతుంటాడు, తెల్లవారితే ఆధ్యాత్మిక గురువుల సాంగత్యంలో అపర భక్తుడిగా దర్శనమిస్తాడు. ఆయన్ను అర్థం చేసుకోవడం అంత సులభమైన విషయం కాదు. భిన్న ప్రవృత్తులను మేళవించిన జీవితం ఆయనది.



పి.సుశీలకు సంగీతకళా సరస్వతి బిరుదు ప్రదానం చేస్తున్న సుభోద్‌కాంత్ సహాయ్, సల్మాన్ ఖుర్షీద్, రోశయ్య, వాణిశ్రీ, జేసుదాస్, రామ్‌చరణ్‌తేజ్‌లతో సుబ్బరామరెడ్డి.

తన జన్మదినం సందర్భంగా విశాఖ నగరం మీద వరాల జల్లు కురిపించాడు సుబ్బరామరెడ్డి. పది కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక ఆడిటోరియం నిర్మిస్తానని, విశాఖ జిల్లాలో ఐదు లక్షల కుటుంబాలకు సర్వరోగ నివారిణి, పరమ పూజనీయము అయిన తులసి మొక్కలు పంచి పెడతానని, కెజిహెచ్ ఆస్పత్రికి వచ్చే నిరుపేద రోగులు సేదదీరడానికి ఆశ్రయాలు నిర్మిస్తానని, బస్‌స్టాండ్ల వద్ద కూడా రాత్రిపూట విశ్రమించడానికి షెల్టర్లు కట్టి ఇస్తానని ప్రకటించాడు. కెజిహెచ్ ఆస్పత్రికి ప్రతిరోజు వేలసంఖ్యలో గ్రామీణ ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. వారి సహాయకులకు రాత్రిపూట ఆస్పత్రిలో ప్రవేశం వుండదు. హోటళ్లలో విడిది చేసే స్థోమత వారికి వుండదు. దానితో రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌లపైనే చలికి, వానకు బాధపడుతూ వేచి వుంటారు. ఆ దృశ్యాలు తన మనసును కలిచివేశాయని, భవిష్యత్తులో ఆ ఆస్పత్రికి వచ్చే ఏ నిరుపేదకూ ఆ అవస్థ లేకుండా చేస్తానని మాట ఇచ్చాడాయన.

సంపన్నుడైనా పుట్టినరోజు చేసేపని భారీ విందు వినోదాలలో కాలం గడపడం. కానీ సుబ్బరామరెడ్డి మాత్రం కేక్ కట్ చేయడు, కొవ్వొత్తి వెలిగించడు. దానికి బదులు ఆధ్యాత్మిక గురువులు, కళాకారులు, సజ్జనులను సత్కరించడంలో ఆనందం వెతుక్కొంటాడు. చాలా అరుదైన సుగుణం అది. ఎన్నో ఏళ్లుగా ఆయనకది అలవాటు. ఈ ఏడాది కూడా ఈ ఆనవాయితీ పాటించి మొన్న 17వ తేది విశాఖపట్నంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరుపుకొన్నాడు.

ఈ సంబరంలో భాగంగా గానకోకిల పి.సుశీలకు "విశ్వవిఖ్యాత సంగీత కళా సరస్వతి" బిరుదు ప్రదానం చేశాడు. ప్రముఖ విద్వాంసుడు అన్నవరపు రామస్వామి గారికి సువర్ణ కంకణం తొడిగాడు. మరపురాని గాయకుడు పి.బి.శ్రీనివాస్‌ను సత్కరించాడు. తిరుమల, షిర్డీ, శ్రీశైలం, కాశి, కంచి, శ్రీరంగం వంటి ప్రసిద్ధ దేవాలయాలలో ప్రధాన అర్చకులుగా వున్న వారిని రప్పించి, భక్తి శ్రద్ధలతో అర్చించాడు. స్వరూపానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో సర్వమత సమధర్మ సమ్మేళనం నిర్వహించి హిందు, క్రైసవ, ముస్లిం మత పెద్దలను సన్మానించారు.

విశాఖకు వరాల జల్లు

తన జన్మదినం సందర్భంగా విశాఖ నగరం మీద వరాల జల్లు కురిపించాడు సుబ్బరామరెడ్డి. పది కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక ఆడిటోరియం నిర్మిస్తానని, విశాఖ జిల్లాలో ఐదు లక్షల కుటుంబాలకు సర్వరోగ నివారిణి, పరమ పూజనీయము అయిన తులసి మొక్కలు పంచి పెడతానని, కెజిహెచ్ ఆస్పత్రికి వచ్చే నిరుపేద రోగులు సేదదీరడానికి ఆశ్రయాలు నిర్మిస్తానని, బస్‌స్టాండ్ల వద్ద కూడా రాత్రిపూట విశ్రమించడానికి షెల్టర్లు కట్టి ఇస్తానని ప్రకటించాడు. కెజిహెచ్ ఆస్పత్రికి ప్రతిరోజు వేలసంఖ్యలో గ్రామీణ ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. వారి సహాయకులకు రాత్రిపూట ఆస్పత్రిలో ప్రవేశం వుండదు. హోటళ్లలో విడిది చేసే స్థోమత వారికి వుండదు. దానితో రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌లపైనే చలికి, వానకు బాధపడుతూ వేచి వుంటారు. ఆ దృశ్యాలు తన మనసును కలిచివేశాయని, భవిష్యత్తులో ఆ ఆస్పత్రికి వచ్చే ఏ నిరుపేదకూ ఆ అవస్థ లేకుండా చేస్తానని మాట ఇచ్చాడాయన.

కళాకారులను సత్కరించడం ద్వారా, ఆధ్యాత్మిక స్వాములను పూజించడం ద్వారా, ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే కట్టడాలు నిర్మించడం ద్వారా, దీనజనులకు సేవ చేయడం ద్వారా తన జన్మ సార్థకం చేసుకోవాలన్నది తన తపన అని ప్రకటించారాయన. మతాలన్నీ ఒకటే అన్నది నా విశ్వాసం. మానవ సేవలోనే దైవాన్ని దర్శించాలన్నది నా లక్ష్యం అన్నారు సుబ్బరామరెడ్డి గారు.

ఈ జన్మదిన వేడుక రాజకీయ, సినిమా, ఆధ్యాత్మిక, పారిశ్రామిక, కళా రంగాల పెద్దలతో కళ కళలాడింది. తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య, కేంద్ర మంత్రులు సుబోధ్‌కాంత్ సహాయ్, సల్మాన్ కుర్షీద్, రాష్ట్ర మంత్రులు బొత్సా సత్తిబాబు, వట్టి వసంతకుమార్, ఏరాసు ప్రతాపరెడ్డి, శత్రుచర్ల విజయరామరాజు, కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావు, పి.సుధాకర్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ కనుమూరి బాపిరాజు, జూనియర్ మెగాస్టార్ రామ్‌చరణ్ తేజ, అందాల తారలు నికిషా పటేల్, సంజన... పెద్ద జాబితానే వుంది వేదిక మీద.

BEST WISHES to Dr. T. SUBBARAMIREDDY GARU
Reliance Industries Limited
GMR INFRASTUCTURE LTD
Magunta Srinivasulu Reddy MEMBER OF PARLIAMENT ONGOLE
Biological E. Limited
NAGARJUNA NAGARJUNA FOUNDATION
N.RADHA KRISHNA REDDY & FAMILY
GVK
G.V.Krishna Reddy
G.Sanjay Reddy & Family



మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

ఆర్థికవిషయాలు కొంత తృప్తికరంగా వుంటాయి. వ్యాపారులు భాగస్వాములతో సఖ్యంగా ఉండడానికి ప్రయత్నించండి. ఆర్థిక లావాదేవీలు జాగ్రత్త. కఠినంగా మాట్లాడవద్దు. ప్రతి అడుగు ఆచి తూచి వేయడం మంచిది. అనవసరపు విషయాలలో జోక్యం చేసుకోకుండడం మంచిది. రాజకీయులు తోటివారి విషయంలో జాగ్రత్తగా వుండాలి. పైవారిని విమర్శించకుండాలి.



వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి, మృగశిర 1,2 పా

నూతన ఉద్యోగావకాశాలు లభించవచ్చు. మిత్రులు సాయమందిస్తారు. పద్ధతి ప్రకారం పనులు నిర్వహిస్తారు. ప్రయాణాలు సుముఖంగా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు మీకనుకూలంగా వుంటాయి. ఇన్నినాళ్ళు ఆటంకాలతో అడ్డుపడ్డ పనులు ఊపందుకొంటాయి. భూభవనాల ద్వారా ఆదాయమార్గాలు సులభతరమవుతాయి. వ్యాపారులకు ప్రోత్సాహకరమైన వారం.



మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర,పునర్వసు,1,2,3 పా

ఆగిన పనులు నిదానంగా సాగుతాయి. ఇతరులతో అభిప్రాయ భేదాలు రావచ్చు. ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. మిత్రుల మూలంగా మేలు. ధనవిషయాలలో లోటు లేదు. వివిధమార్గాలలో ధనప్రాప్తి అవకాశాలు. వివాహాది శుభకార్యాచరణకు శ్రీకారం చుడతారు. మాట నిలబెట్టుకోవడానికి శ్రమపడతారు. రాజకీయులకు ఉత్తమకాలం. వ్యాపారులకు మంచి లాభావకాశాలు.



కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

పెద్దలతో గొడవలు రావచ్చు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక లావాదేవీలు మీకనుకూలంగా వున్నా స్పెక్యులేషన్ జోలికి పోవద్దు. తప్పనిసరిగా కొన్ని గృహోపకరణాలు కొనవలసి వస్తుంది. భాగస్వాములు మోసగించే అవకాశాలున్నాయి. ఉద్యోగులకు ప్రోత్సాహకాలు తక్కువ. భూభవనాలు, వస్తువాహనాల ద్వారా ఆదాయమార్గాలు సులభతరమవుతాయి.



సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

సాధారణంగా గడచిపోతుంది. ఆర్థికవిషయాలు చక్కగా ఉన్నాయి. నూతన వస్త్రాభరణాలు కొంటారు. తండ్రి తండ్రివంటివారికి ఇబ్బందులుండవచ్చు. గృహాలంకరణ విషయాలలో ఆసక్తి చూపుతారు. ప్రతి పనిలో దూకుడధికం. విద్యార్థులకు ప్రయోజనవంతమైన కాలం. అన్ని రంగాలలో ముందంజ వేస్తారు. వ్యాపారులకు అత్యంత చక్కని కాలం. రాజకీయులు పైవారి ఆదరణకు పాత్రులవుతారు.



కన్య
ఉత్తర 2,3,4పా, హస్త, చిత్తా 1, 2 పా

ధనవిషయంలో కటకట వుండవచ్చు. నిద్రలేమి, జ్వరం లాంటి బాధలుంటాయి. ఖర్చులు కూడా అధికం. పొదుపు ధనం వృథా అవుతుంది. పనులు నిదానంగా సాగవచ్చు. ఒకటికి రెండుసార్లు ఆలోచించి చేయడం మంచిది. వ్యాపారులకు అమ్మకాలు తగ్గుముఖం పడతాయి. ఉద్యోగులకు అతికష్టంగా సాగుతుంది. విద్యార్థులకు ఒక విధంగా చదువు సాగుతుంది.

వారఫలాలు

తేది 24-9-2011 నుండి 30-9-2011 వరకు కన్యల్లో రవి, బుధ, శుక్ర, శనులు; మేషంలో గురువు; కర్కాటకంలో కుజుడు; వృషభంలో కేతువు; వృశ్చికంలో రాహువు; కర్కాటక, సింహ, కన్య, తులల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

27తేది మహాలయ అమావాస్య.
28తేది దేవీ నవరాత్రులు ప్రారంభం.

శుభ ముహూర్తాలు

29, 30 తేదీలలో తులా లగ్నాన ఉ.8.00 నుండి 10.00 గంటల వరకు.
29 తేదీ మిథున లగ్నాన రా.11.30 నుండి 01.00 గంట వరకు; సింహ లగ్నాన తె.04.00 నుండి 05.00 గంట వరకు;

సాధారణ శుభముహూర్తాలున్నాయి.


సెప్టెంబర్ తిథులు
భాద్రపద బహుళ

24	శని	ద్వాదశి	రా 11.32	గం.ల.వ
25	ఆది	త్రయోదశి	రా 09.46	గం.ల.వ
26	సోమ	చతుర్దశి	రా 07.35	గం.ల.వ
27	మంగళ	అమావాస్య	సా 05.35	గం.ల.వ

ఆశ్వయుజ శుద్ధ

28	బుధ	పాడ్యమి	ప 03.16	గం.ల.వ
29	గురు	విదియ	ప 12.46	గం.ల.వ
30	శుక్ర	తదియ	ఉ 10.21	గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి
16/1020, పొగతోట, నెల్లూరు – 1.
E-mail:maripmgg@yahoo.com



తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

శత్రువులు లొంగి నడచుకొంటారు. బంధువులకు మీ చేతనైన సహాయం చేస్తారు. తల్లి ఆరోగ్యం జాగ్రత్త. వాహనాలు జాగ్రత్తగా నడపాలి. అనుకొన్నపనులన్నీ అనుకొన్నరీతిలో ప్రణాళికాబద్ధంగా జరుపుకొంటూపోతారు. ఉద్యోగవృద్ధి, వేతనవృద్ధి వుంటుంది. ఇంత వరకు వుంటూవచ్చిన ఇబ్బందులు తొలగుతాయి. చిరకాలంగా ఎదురు చూస్తూవచ్చిన శుభఫలితాలు అనుభూతిలోనికి వస్తాయి.




వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జేష్ఠ

ఆర్థిక లావాదేవీలు మీకనుకూలంగా వుంటాయి. మిత్రులు సాయమందిస్తారు. పద్ధతి ప్రకారం పనులు నిర్వహిస్తారు. ప్రయాణాలు సుముఖంగా సాగుతాయి. ఇన్నాళ్ళు ఆటంకాలతో అడ్డుపడ్డ పనులు ఊపందుకొంటాయి. నూతన ఉద్యోగావకాశాలు లభించవచ్చు. భూభవనాల ద్వారా ఆదాయమార్గాలు సులభతరమవుతాయి. వ్యాపారులకు ప్రోత్సాహకరమైన వారం. వారసత్వాలు లాభిస్తాయి.




ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతనవస్త్రాభరణాలు కొంటారు. నోటికి సంబంధించిన అనారోగ్య బాధలుంటాయి. ప్రయాణాలలో సత్ఫలితాలు ఎదురుచూడవచ్చు. చిన్న చిన్న సమస్యలు ఎదురవవచ్చు. విదేశీ ప్రయాణావకాశాలు కానవస్తున్నాయి. గృహనిర్మాణ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. మిత్రులు సాయమందిస్తారు. కుటుంబంలో సమస్యలు తీరుతాయి. రాజకీయులకు మేలైన కాలం.



మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

దీర్ఘరోగులకు ఇబ్బందులుండవచ్చు. కళత్రంతో గొడవలుండవచ్చు. కళత్ర బంధువులు దానికి కారణమవవచ్చు. ధన విషయాలలో లోటు లేదు. ఋణరూపంలో కూడ ధనప్రాప్తి. భాగస్వాములు మోసగించే అవకాశాలున్నాయి. వ్యాపారులకు పోటీలధికం. ఉద్యోగులకు ప్రమోషన్ లేదా ఆదాయవృద్ధి ఉండవచ్చు. రాజకీయులకు ఉత్తమకాలం. విద్యార్థులకు శ్రమ. వ్యాపారులకు కొంత మేలు.



కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

ప్రతి పని నిలిచి నిదానంగా చేయడం మంచిది. వృత్తిలో మార్పు చేర్పులుండవచ్చు. పొత్తికడుపుకు సంబంధించి ఇబ్బంది వుండవచ్చు. జీవితభాగస్వామి బంధువులతో గొడవలుండవచ్చు. నోరు పారేసుకోకుండడం మంచిది. వ్యాపారులకు కొంతవరకు మేలు. భాగస్వాములతో జాగ్రత్త. విద్యార్థులకు ఒకమోస్తరుగా చదువు సాగుతుంది. కళాకారులకు ఆశాభంగం. ఉద్యోగులకు శ్రమ తగ్గుముఖం పడుతుంది.



మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

సంతానమూలంగా మానసిక వేదనకు గురౌతారు. ముందుచూపుతో అడుగేయాలి. ప్రతి విషయంలో ఎదుటివారు తప్పుగా అంచనా వేస్తారు. కోరినా సలహాలివ్వవద్దు. గుట్టుగా కాలం గడపడం మంచిది. ఆర్థిక విషయాలు అంతంతమాత్రమే. వ్యాపారులు ఖాతాదారులతో జాగ్రత్తగా మెలగాలి. రాజకీయులకు తీరని వేదన చోటు చేసుకొంటుంది. ఎవరికి ఎలాంటి మాట ఇవ్వవద్దు.

సకల బాధల నుంచి రక్షించే యంత్రం!

పి.కేశవశాస్త్రి చెన్నై

** యంత్ర ప్రతిష్ట తర్వాత చాలా సమస్యలు పరిష్కారమయ్యాయి. కారణం ఏమిటి?*

"యమనాత్ త్రాయత ఇతి యంత్రఃు" అని శాస్త్రోక్తి. సకల బాధల నుంచి యంత్రం రక్షిస్తుందని 'నారదపురాణం' చెబుతోంది. మంత్ర బీజాక్షర యుక్తం కూడా కాబట్టి యంత్రం శక్తివంతమైనది.

జె.రమణీప్రసాద్ నెల్లూరు

** ఫలిస్తున్న 'అరటి చెట్ల'ను మావారు కొట్టివేశారు. ఈ మధ్య పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. నాకు భయంగా వుంది.*

'ఫలిస్తున్న వృక్షం' గర్భిణీ సమానం అని విష్ణుధర్మోత్తర పురాణం చెబుతోంది. వెంటనే 'నరఘోష' యంత్ర ప్రతిష్ట చేయించండి. వృక్షవేధో దోషం నుంచి తప్పించుకోగలుగుతారు.

ఎం.సూర్యకాంతం సికింద్రాబాద్

** ఇంట్లో తూర్పు వైపు 'తులసి కోట' వుంది? అలా వుండవచ్చా?*

వచ్చేపోయే పాదచారులు, అంటుదోషయుక్తమైన వ్యక్తులు నిత్యం సంచరిస్తున్న ఇంటి ముందు భాగం కంటే వెనుక 'పెరడు' సర్వధాశ్రేయస్కరం.

సి.వి.పెంచలమ్మ కృష్ణపట్నం

** మా గ్రామానికి దగ్గరలో 'శివలింగం' వుంది. పల్లె పల్లె ఖాళీ అయిపోయింది. మా వారికి మానసిక వ్యాధి పట్టుకుంది.*

బహిర్ ప్రాంతంలోని దైవ విగ్రహాన్ని నాశనం చేయడం దురదృష్టకరం. సిద్ధేశ్వరాలయంలో తొమ్మిది రోజులు క్షీరాభిషేకం చేయించి గృహంలో 'శీతల యంత్ర' ప్రతిష్ట చేసుకోండి.

షేక్ కరీముల్లా ఒంగోలు

** తూర్పు ఇల్లు దక్షిణం వైపు ఆగ్నేయం నుంచి నిచ్చెనతో ఎక్కవచ్చా?*

మీరు పశ్చిమ నైరుతిలో నిచ్చెన ఏర్పాటు చేసుకొని దాన్ని ఆగ్నేయంగా భ్రమిస్తున్నారు. అది తీసేసి తూర్పు ఆగ్నేయంలో నిచ్చెనను ఏర్పాటు చేసుకోండి.

ఎన్.జానకీశెట్టి కావలి

** పూజావిధానం తెలిపితే ఇంట్లో చేసుకుంటాము. దయచేసి తెలపండి?*

యంత్ర పూజ 'ఋషి, బీజము, శక్తి, వినియోగం వంటి విధానాలతో' అగ్ని, జల, పృథ్వీ, వాయు, ఆకాశ సాత్విక 'బలి' విధానాలతో సిద్ధాంతులు చేస్తారు. మీరు చేయడం కష్టం.

సయ్యద్ ఫాతిమాబీ హైదరాబాద్

** అపార్టుమెంటులో లిఫ్టు ఆగ్నేయంలో వస్తున్నది. అలా రావచ్చునా?*

లిఫ్టు ఏ మూల వచ్చినా అది అగాధమై తత్సంబంధిత అవాస్తు ప్రభావాలు ప్లాట్లలోని అందరిపైనా వుంటాయి. చేరిపోయారు గనుక 'సుదర్శన యంత్రా'న్ని దేవుడి గదిలో ప్రతిష్టించండి. కొంత వెసలుబాటు వుంటుంది.

వాస్తు సందేహాలు సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

ముకుంద సురేష్‌శర్మ శ్రీకాళహస్తి

** నేను ఎక్కడా ఇమడలేక పోతున్నాను. ఉద్యోగం లేక చాలా ఇబ్బందిగా వుంది. పరిష్కారం చెప్పండి?*

అన్ని ఉపాయాలూ ఎదురు తిరిగినప్పుడు ఈశ్వరార్చనను మించిన పెన్నిధిలేదు. శని 'శ్లోకం' రోజుకు ఇరవై ఒక్కసార్లు పఠించండి.

"నీలాంబరో నీలవపుఃు కిరీటి గృధ్రస్థితిస్త్రాసకరో ధనుష్మాన్ చతుర్భుజ, సూర్యసుతఃు ప్రశాంతస్సదాస్తుమహ్యాం వరదఃు".

ఇ.రేవతి నెల్లూరు

** మాది తూర్పు గృహం. తూర్పు ఈశాన్యం వీధి తగులుతూ వుంది. అయితే ఏమీ కలసి రావడం లేదు. ఎందువల్ల?*

తూర్పు ఈశాన్యం వీధి 'చూపు' అవుతుంది. చూపు మంచి ఫలితాలనిస్తుందని శాస్త్రం చెప్పింది. అయితే అది దక్షిణం నుంచో ఉత్తరం పోటు స్థానం నుంచో వచ్చి వుండకూడదు. దుష్ప్రభావాల వల్లే మీకు కలసి రావడం లేదు.

షేక్ ఇంతియాజ్ అహ్మద్ సికింద్రాబాద్

** బావి ప్రహరీని ఆనుకొని వుంది. చెప్పనలవిగాని సమస్యలు మావి.*

ఫోటో ప్రకారం బావికీ, ప్రహరీకి మధ్య స్థలమే లేదు. ఈ రెండింటికి మధ్య నాలుగడుగుల స్థలం వుండి తీరాలి. అందువల్ల ఈశాన్యం లోపించి భ్రష్టమయింది. మీరు దేవుడి గదిలో 'వాస్తు యంత్రం' ప్రథమార్ధ ప్రతిష్టించండి. ఫలితం వుంటుంది.

ఉపాధ్యాయుల మెడపై ఉత్తీర్ణతా కత్తి!


బడికి వెళ్లకుండా పాఠాలు చెప్పకుండా ఇన్నాళ్లు ఓ ఆట ఆడిన ఉపాధ్యాయుల మెడకు ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.నెం.138 జడుపు జ్వరం వచ్చేట్లు చేసింది.

పాఠశాలలకు సక్రమంగా వెళ్లకుండా, విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించని ఉపాధ్యాయుల మెడపై ప్రభుత్వం కత్తి పెట్టింది. ఉత్తీర్ణతాశాతం పెంచితే నజరానా, లేకుంటే జరిమానా విధించే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో తూతూమంత్రంగా పాఠాలు చెప్పి సొంత పనులను చక్కదిద్దుకునే ఉపాధ్యాయుల ఆటలు ఇక చెల్లవు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లి వారికి కేటాయించిన పాఠ్యాంశాలను బోధించాల్సి వుంటుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మరింత పెంచాలన్న లక్ష్యంతో జిఓ నెం.138ను ప్రభుత్వం జారీ చేసింది. పదవతరగతి పరీక్షల్లో ఏదైనా సబ్జెక్టులో విద్యార్థి ఉత్తీర్ణత పొందకుంటే అందుకు సంబంధిత సబ్జెక్టు బోధించిన ఉపాధ్యాయుడే పూర్తి బాధ్యత వహించాల్సి వుంటుందని ఉత్తర్వులో పేర్కొంది. పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు నిత్యం పర్యవేక్షణ చేయాల్సి వుంటుంది. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

విద్యాశాఖ సూచనల మేరకు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తుండగా ఉపాధ్యాయ సంఘాలు మాత్రం ఈ జిఓను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసనలు, ఆందోళనలు చేపడుతున్నాయి. విద్యార్థుల ఉత్తీర్ణతను ఉపాధ్యాయులకు ముడిపెట్టవద్దని వారు కోరుతున్నారు. పాఠశాలల్లో అవసరమైన సిబ్బందిని నియమించడం లేదన్నది కూడా ఉపాధ్యాయుల ఆరోపణ. కనీస సదుపాయాలు లేని పాఠశాలలు అనేకం వున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో సబ్జెక్టులు బోధించే వారు లేక వున్నవారితోనే నెట్టుకు వస్తున్నారు.

మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరతతో పాఠ్యాంశాలు నిర్ణీత గడువులోగా ఎలా పూర్తి చేయాలని పలువురు ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ విధానం మంచిదే అయినా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించకుంటే జరిమానా విధిస్తామని హెచ్చరించడంతో ఉపాధ్యాయుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. విద్యాహక్కు చట్టంలో భాగంగానే కొత్తగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఆందోళన చేసి ఉత్తర్వులను నిలుపుదల చేయించాలన్న పట్టుదలతో ఉపాధ్యాయ సంఘాల నేతలున్నారు.



విద్యార్థులకు కాదు ఉపాధ్యాయులకు ఇక అగ్ని పరీక్ష.

ఈ విద్యాసంవత్సరం నుంచే 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు నజరానా, చేయని వారికి జరిమానాలు విధించనుంది. అయితే ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ఏ మేరకు అమలు జరుగుతాయో వేచి చూడాలి.

ఉద్యమించండి

పర్యావరణంపై ప్రజలు ఉద్యమించక తప్పదు!



పర్యావరణ పరిరక్షణ వేదిక నేతృత్వంలో కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగిన సభలో మాట్లాడుతున్న మేధాపాట్కర్.

ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక, జిల్లా పర్యావరణ పరిరక్షణ వేదిక సంయుక్తంగా నెల్లూరులో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రజా పార్లమెంట్ కార్యక్రమంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలపై ఉద్యమించక తప్పదని తీర్మానించాయి.

జిల్లాలో విచ్చలవిడిగా నిర్మిస్తున్న థర్మల్ ప్రాజెక్టుల కారణంగా పర్యావరణం దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం వుందని వక్తలు అభిప్రాయ పడ్డారు. 17, 18 తేదీల్లో నెల్లూరు నగరంలో రెండు రోజులపాటు నిర్వహించిన సదస్సు, ప్రజా పార్లమెంటు కార్యక్రమాలకు జాతీయ స్థాయి పర్యావరణ శాస్త్రవేత్తలు ఉద్యమకారులు హాజరయ్యారు.

ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక, జిల్లా పర్యావరణ పరిరక్షణ వేదిక సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన సామాజిక ఉద్యమకారులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 30 విద్యుత్ థర్మల్ కేంద్రాలు నిర్మించడం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామమని అభిప్రాయ పడ్డారు. జిల్లా ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని ప్రాజెక్టులు నిర్మించడం లేదన్నారు. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం అవసరానికి మించి ప్రభుత్వం థర్మల్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతి ఇస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం వుందన్నారు.

దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్వహించిన జనసంసద్ ఆధ్వర్యంలో నగరంలోని కస్తూర్భాకళాక్షేత్రంలో ప్రజా పార్లమెంటు నిర్వహించారు. వరి పంట పండే పచ్చటి మాగాణి భూముల్ని పరిశ్రమలకు కేటాయించి రైతులకు సరైన నష్టపరిహారం కూడా ప్రభుత్వాలు చెల్లించడం లేదన్నారు. ప్రజల ఓట్లతో చట్టసభల్లోకి అడుగు పెట్టిన పాలకులు పర్యావరణానికి వాటిల్లే ముప్పు గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పైగా ప్రజలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రకటన చేయడం అలవాటు చేసుకున్నారన్నారు.

ప్రజా పార్లమెంటు కార్యక్రమంలో మేధాపాట్కర్, సందీప్‌పాండే, భన్వర్‌లాల్ శర్మ, గాబ్రియల్, అజయ కుమార్, ఎల్లంకి వెంకటేశ్వర్లు, డాక్టర్‌జి.విజయకుమార్‌లతోపాటు అధిక సంఖ్యలో పరిశ్రమలకు భూములు అప్పగించిన రైతులు పాల్గొన్నారు.


ఈ సందర్భంగా పలువురు వక్తలు వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.



ఉద్యమాల ద్వారానే పరిష్కారం!

థర్మల్ కేంద్రాల వల్ల ఏర్పడే ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి. ప్రజాస్వామ్యంలో జరిగే అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యమన్న పదానికి ప్రస్తుతం అర్థం లేకుండా పోయింది. ప్రజల భాగస్వామ్యం లేకుంటే అభివృద్ధి జరగదు. అసెంబ్లీ, పార్లమెంటులలో ప్రజా సమస్యలపై చర్చలు జరగడం లేదు.

– మేధాపాట్కర్, సామాజిక ఉద్యమకారిణి



ప్రజల నెత్తిన నిప్పుల కుంపటి!

జిల్లాలో ఏర్పాటు కానున్న విద్యుత్ థర్మల్ కేంద్రాల వల్ల ప్రజల నెత్తిన నిప్పుల కుంపటి పెట్టినట్లుగా వుంటుంది. ఈ కేంద్రాల నుంచి రోజుకు లక్ష టన్నుల బూడిద వెలువడుతుంది. దీనిని నిల్వచేయడం చాలా కష్టతరం. వీటి వల్ల ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా దిగివచ్చి థర్మల్ కేంద్రాలకిచ్చిన అనుమతులు రద్దు చేయాలి.

– సందీప్ పాండే, సామాజికవేత్త

నా గొప్పేమీ లేదు!



నేను నటించిన సినిమాల్లో విజయం సాధించినవి ఎక్కువే. కానీ అందులో కేవలం నావల్లే విజయం సాధించిన చిత్రాలు ఒక్కటి కూడా లేవంటుంది హీరోయిన్ అనుష్క. ఈ విషయమై మాట్లాడుతూ ఒక సినిమా పరాజయానికి మనం బాధ్యులం కావొచ్చేమో కానీ విజయానికి మాత్రం మనమే కారణం అని చెప్పలేం. సినిమా సమిష్టి కృషి. కథ, దర్శకుడు, నిర్మాత, సాంకేతికత... ఇలా ఎన్నో విషయాలు సమంగా కలిస్తేనే ఒక విజయం సాధ్యపడుతుంది. నేనేదో సాధించాననే ధీమా నాలో అసలు కనిపించదంది. నిజ జీవితంలో మనల్నిపోలి వున్న పాత్రల్లో నటించడమంటే నాకు మహా చిరాకు. అవకాశ మొచ్చిన ప్రతిసారీ మనది కాని జీవితంలోకి వెళ్లి నటిస్తే ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయి. ఈ మధ్య మేకప్ వేసుకోవాలంటే అంతగా ఆసక్తి కలగటం లేదు. మేకప్ లేకుండా నటిస్తేనే తృప్తి కలుగుతుందంది.

సమంతకు బాలీవుడ్ ఛాన్స్



బాలీవుడ్ అవకాశాల కోసం కథాయికలంతా రకరకాలుగా ప్రయత్నాలు చేస్తుంటే అవేం చేయకుండానే సమంతకు ఆ ఛాన్స్ వచ్చేసింది. దీనికి కారణం దర్శకుడు గౌతమ్‌మీనన్ కావడం విశేషం. రామ్ కథానాయకునిగా గౌతమ్‌మీనన్ ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో సమంత కథానాయిక. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళభాషల్లో ఏకకాలంలో నిర్మించడానికి సిద్ధమయ్యారు. ఈలోగా గౌతమ్‌మీనన్‌కి మరో ఆలోచన వచ్చింది. ఈ సినిమాను హిందీలో తీయను సిద్ధమయ్యారు. అక్కడా కథానాయిక సమంతే. హీరోను ఎంపిక చేయాలి. ఈగ చిత్రం కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదలవుతుంది. మూడు భాషల్లోనూ సమంతనే హీరోయిన్. రెండు వరుస హిందీ సినిమాల్లో అనుకోకుండా ఛాన్స్ లభించిన హీరోయిన్‌గా అరుదైన ఖ్యాతిని ఈ యంగ్ హీరోయిన్ దక్కించుకొంది.



అదాలు ఆరబోసే పాత్రల్లో నటించడానికి నాకు ఎలాంటి సమస్య లేదు. పైగా ఈ తరహాపాత్రల్లో నటిస్తున్నందున సంతోషపడతానంటుంది హీరోయిన్ సమీరారెడ్డి. ఈ విషయమై మాట్లాడుతూ కథానాయికలు

చీరకడితే చూస్తారా?


నిండుగా చీరకట్టుకొంటే చూసేవారు తక్కువ. హాట్‌హాట్‌గా కనిపించాలని ఎక్కువ శాతం ప్రేక్షకులు కోరుకొంటారు. అందుకే ఇటువంటి సినిమాలు ఒప్పుకొంటాను. సినిమాలో నేను ఒక్కదాన్నే కథానాయిక అయితేనే నటించాలనే నియమాలు పెట్టుకోలేదు. ఇద్దరు, ముగ్గురు హీరోయిన్స్ వున్నా తనకు ఎలాంటి సమస్య లేదంటుంది ఈ చిన్నది.

అర్ధనగ్న 'కాజల్'



హీరోయిన్లు నిత్యం వార్తల్లో వుండను ఏదో ఒకటి చేస్తుంటారు. కాజల్ ఈ మధ్య ఎఫ్‌హెచ్‌ఎమ్ అనే పత్రికకు అర్ధనగ్నంగా ఫోజులిచ్చింది. ఎదపై ఎటువంటి అచ్ఛాదన లేకుండా రెండు చేతులు అడ్డుపెట్టుకొని కనిపించింది. దీనికోసం ఓ హాలీవుడ్ నటి భంగిమల్ని అనుకరించింది. ఈ ఫోటోల్ని ఆ పత్రిక ముఖచిత్రంపైన ప్రచురించింది. తెలుగు సినిమాల్లో కాస్త సెక్సీగా కనిపించమంటే గింజుకొనే కాజల్ 10లక్షల రూపాయల కోసం ఈ పని చేసిందంటున్నారు. దీనికి తోడు ఈ ఫోజు వల్ల లభించే ప్రచారం మూలంగా బాలీవుడ్‌లో అవకాశాలు పొందాలన్నది కాజల్ ఆలోచన అంటున్నారు. అవకాశాల కోసం ఇంతగా దిగజారాల అనేది ఇంకొందరి వాదన. కాని ఇవేవీ కాజల్ పట్టించుకోవడం లేదు.

ది డర్టీ పిక్చర్



ఆత్మహత్య చేసుకొని మరణించిన శృంగార తార స్కిల్‌స్మిత జీవితం ఆధారంగా 'ద డర్టీ పిక్చర్' చిత్రాన్ని విద్యాబాలన్ హీరోయిన్‌గా రూపొందిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం తాలుకు హాట్ హాట్ స్టిల్స్ పత్రికల్లో వస్తున్నాయి. ఈ విషయమై ఇటీవల హైదరాబాద్ వచ్చిన విద్యాబాలన్‌ను ప్రశ్నిస్తే స్మిత పాత్ర నా కెరీర్‌లో ప్రత్యేకం. అందరూ నీ వల్ల అవుతుందా? అన్నారు. కానీ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని నటిస్తున్నా. ఈ సినిమాలో ఎక్కువగా షార్ట్‌ప్యాంట్స్, లోనెక్స్, పెట్టీకోట్స్‌లో కనిపిస్తాను. తొలుత అసౌకర్యంగా అనిపించింది. కానీ చిత్రీకరణ మొదలైన తర్వాత అలవాటుపడ్డాను. అయినా నేను పోషిస్తున్నది ఓ శృంగార నాయిక పాత్ర. ఆమెలా నేను కనిపించా లంటే ఆ మాత్రం చూపించకతప్పదనిపించిందంది.

టైంపాస్‌కు వచ్చాడు గెలిచాడు!



✍ అల్లూరు రహీం

రంగం చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకొన్నాడు తమిళ యువ హీరో జీవా. జీవాకు వచ్చిన క్రేజ్‌ను క్యాష్ చేసుకోను ఆయన తమిళంలో నటించి విజయం సాధించిన చిత్రాలు వరుసగా తెలుగులో విడుదలవుతున్నాయి. కెవి ఫిలింస్ పతాకంపై సీనియర్ నిర్మాత కె.వి.వి.సత్యనారాయణ సమర్పణలో విడుదలైన చిత్రమే 'వచ్చాడు గెలిచాడు'. ఈ చిత్రం ప్రధమార్ధ మంతా చాలా ఆసక్తికరంగా వుంటుంది. మంచి పాటలు, సంగీతం, అందమైన హీరోయిన్, విదేశాల్లో అందమైన లొకేషన్లతో కెమెరామెన్ ముత్తయ్య చేసిన విన్యాసాలు, హీరోగా జీవా, ప్రతినాయకునిగా నందుల నటన బాగుంది. కానీ ఈ చిత్రం ద్వితీయార్ధంలో సస్పెన్స్ బ్రేక్ చేయను సంధించిన సన్నివేశాలు ప్రేక్షకులను ఉసూరుమనిపిస్తాయి. ముఖ్యంగా హీరోయిన్ లేదని అది తాను సృష్టించిన కల్పిత పాత్రని హీరో చెప్పడంతో ప్రేక్షకులు ఇంకెందుకు ఈ సినిమా అనే భావనకు వస్తారు. దీన్ని కవర్ చేయను కథకుడు, దర్శకుడు కూడా అయిన కణ్ణన్ చిత్రం చివరి సన్నివేశంలో మళ్లీ తాప్సీని చూపించినా ప్రేక్షకులు మెచ్చలేదు. అయితే చిత్రకథను హీరో విలన్‌కు చెబుతున్నట్లు మొదలెట్టడం మంచి ఎత్తుగడే. చిన్నప్పుడు ప్రేమకోసం అల్లాడే విలన్ తన ప్రేయసి ఎవరికో కన్నబిడ్డను పెంచే సన్నివేశం అతనిలో మానవత్వపు ఛాయలను ప్రస్ఫుటీకరింపజేస్తుంది. హీరోయిజంను ఎస్టాబ్లిష్ చేయను పెట్టిన బాక్సింగ్ పోటీలు, హీరో తన ప్రేమను పండించను హీరోయిన్‌తో కలసి కేరళలోని కణ్ణూర్‌కు చేసే ప్రేమ యాత్ర బాగుంది. నెల్లూరీయుడు తమన్ సంగీతం కూర్చిన అంజన, అందాల బాల, ఎదలో కత్తి దిగిపోతే చరణాలతో సాగే పాటలు బాగున్నాయి. వీటిని తెలుగు పాటలనేంత సాహిత్య సొబగులను భువనచంద్ర, చంద్రబోస్‌లు అద్దారు. కెమెరామెన్ ముత్తయ్య ఈ పాటలను అద్భుతంగా చిత్రీకరించాడు. శశాంక్ వెన్నెలకంటి తెలిసి వ్రాసాడో, తెలియక వ్రాసాడో తెలియదు కానీ చేపల కూర కుక్కర్‌లో వండుతారా? కానీ ఆయనే వ్రాసిన డైలాగుల్లో ప్రేమంటే చెత్త... శరీరానికి, మనసుకు 500 కిలోల అదనపు బరువు. దేవుడు – దెయ్యం – ప్రేమ ఒక్కటే. ప్రాణం కంటే ప్రేమ గొప్పది బాగున్నాయి.

చిత్ర కథలోనికి వెళ్తే కుగ్రామంలో వుండే అర్జున్(జీవా), రమణ (నందు) అన్నదమ్ములు. కానీ వీరి తల్లి ఒక్కరేగానీ తండ్రులు వేరు. దీంతో ఈ అన్నదమ్ములు నిత్యం కలహించుకొంటుంటారు. రమణ అర్జున్‌పై విపరీతమైన ద్వేషంతో అతను నిద్రపోయే సమయంలో బావిలో పడేసి ముంబాయి వెళ్లిపోతాడు. రమణ ముంబాయిలో గాలికి తిరిగి అండర్ గ్రౌండ్ డాన్‌గా తయారవుతాడు. అర్జున్ బాక్సర్‌గా దేశవాళీ పోటీల్లో రాణిస్తుంటాడు. ముంబాయిలో అతి కష్టం మీద రమణను కలిసే అర్జున్ తన ప్రేమకథను అతనికి చెబుతాడు. అంజన(తాప్సి) మూలంగా అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని అర్జున్ కోల్పోతాడు. తనకు ఉద్యోగం రావడానికి ఎంతగానో కృషి చేసిన అర్జున్ కోసం అంజన సెలక్టర్ కాళ్లు పట్టుకొని అతని హృదయాన్ని ప్రకంపనలకు గురి చేస్తుంది. జాతీయ సెలక్టర్‌ను కలవను అర్జున్, అంజన కేరళలోని కణ్ణూర్ వెళ్లే సమయంలో ఇంకాస్త కెమిస్ట్రీ జరుగుతుంది. అర్జున్ కాస్త ముందుకెళ్లి అంజనకు ఐలవ్‌యు చెబుతాడు. కానీ ఆమె ప్రేమంటే చెత్తని, శరీరానికి, మనసుకు 500 కిలోల అదనపు బరువును తన హృదయం మోయలేదని, తండ్రి చెప్పినట్లే పెళ్లి చేసుకొంటానంటుంది. లేదు మీ నాన్నను ఒప్పిస్తానని అర్జున్ ఆమెకు నచ్చజెప్పి ముంబాయిలోని ఓ హోటల్‌లో ఆయన్ను కలుస్తాడు. ఈ సమయంలోనే అక్కడి అండర్ గ్రౌండ్ డాన్లు గోవర్ధన్, రమణ ముఠాల మధ్య జరిగిన కాల్పుల్లో అంజన తండ్రి మరణిస్తాడు. కొన్నాళ్లకు అర్జున్‌ను కలిసే అంజన తన తండ్రిని చంపిన వాడిని పోలీసులకు సరెండర్ చేస్తే అతనిని పెళ్లి చేసుకొంటానంటుంది. ఈ విషయాన్నే అర్జున్ ఆమె తండ్రిని చంపిన రమణకు డైరెక్ట్‌గా చెబుతాడు. జిడ్డులా రమణను తగులుకొనే అర్జున్‌ను రౌడీలు చావచితక కొడతారు. దీంతో అర్జున్ కత్తితో మణికట్టును కోసుకొంటాడు. రమణ అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్తుండగా చిన్నప్పుడు తాను బావిలో తోసిన తన తమ్ముడని శరీరంపై వున్న గుర్తుల ఆధారంగా తెలుస్తుంది. దీంతో రమణ ఇంకాస్త చీకాకు పడతాడు. అర్జున్ ఒక పథకం ప్రకారం తన అన్నయ్య మాఫియా సామ్రాజ్యాన్ని కూల్చి అతన్ని పోలీసులకు లొంగిపోయేటట్లు చేస్తాడు. తన ప్రేయసి లేదని అన్నయ్య కోసమే కుగ్రామం నుంచి ముంబాయి వచ్చానని చెప్పడం, జైలు శిక్ష అనంతరం అన్నదమ్ములు కలవడంతో చిత్రం ముగుస్తుంది. ఈ సినిమాను కాస్త బాగాతీసి మరికాస్త గందరగోళ పర్చిన బాధ్యత నుంచి దర్శకుడు కణ్ణన్ తప్పించుకోలేదు.

చిత్ర సమీక్ష

డాబాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు!

చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ



మద్యపాన ప్రియులకు స్వర్గధామాలుగా మారిన డాబాలు.

పుల్కా రోటీ, దాల్, బిరియానీలతో ప్రయాణీకులు, వాహనచోదకుల ఆకలి తీర్చేందుకు వెలసిన దాబాలు రూపాంతరం చెంది బార్లుగా అవతరించాయి. జాతీయ రహదారి ప్రక్కనే ఇవి వుండడంతో రాకపోకలు సాగించేవారు, వాహనాల డ్రైవర్లు దాబాలకు వెళ్లి అక్కడ అమ్మకాలు సాగించే మద్యం తాగి ఆ మత్తులో ప్రమాదాలకు కారణం అవుతున్నారు. వీటి కారణంగా యాక్సిడెంట్లు అధికం అవుతున్నాయి. జాతీయ రహదారిపై 50కి పైగా దాబాలుండగా, వీటిలో మద్యం అమ్మకాలు సాగించకుండా కేవలం ఆహారాన్ని అందించే దాబాల సంఖ్య చాలా స్వల్పం. మరి కొన్నింటిలో మద్యం అమ్మకపోయినా ఎవరైనా తెచ్చుకొంటే తాగే వీలు కల్పిస్తారు. మిగిలిన దాబాల్లో నిర్వాహకులే మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తూ అమ్ముతుండడంతో ఇవి బార్లుగా మారాయి. జాతీయ రహదారిపై ప్రయాణించే వారే కాకుండా సమీపంలోని నగరాలు, పట్టణాల నుంచి అక్కడకు వెళ్లి మద్యం సేవించే వారి సంఖ్య రోజురోజుకు అధికమౌతోంది. రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపి దాబాలకు వెళ్లడం వల్ల వాహనాలు ఢీకొన్న ఘటనలు అనేకం. అంతేకాక మద్యం మత్తులో వాహనాలను నడుపుతుండడంతో యాక్సిడెంట్లు ఎక్కువవుతున్నాయి. అంతేకాకుండా తరచూ ఘర్షణలు చోటుచేసుకొంటున్నాయి. బహిరంగంగా దాబాలు బార్లుగా మారినా అటు ఎక్సైజ్ అధికారులు, ఇటు పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం, ఎప్పుడో ఒకసారి తూతూ మంత్రంగా దాడులుచేసి కేసులు నమోదుచేసి చేతులు దులుపుకోవడంతో దాబాల్లో మద్యం అమ్మకాలు అధికం అయ్యాయి.



నెల్లూరు జూనియర్ ఛాంబర్ ప్రకటించిన ఉత్తమ వ్యాపారవేత్త అవార్డును శాంతిలాల్ అండ్ సన్స్ జ్యుయలర్స్ అధినేత శాంతిలాల్ జైన్‌కు అందిస్తున్న నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి తదితరులు.

అతీగతీలేని ఆరోగ్య రక్ష పథకం!

విద్యార్థులకు సంపూర్ణ ఆరోగాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం జిల్లాలో కుంటుపడింది. గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం క్రింద ఇప్పటివరకు విద్యార్థుల్లో అవసరమైన వారికి శస్త్రచికిత్సలు అందించిన దాఖలాలు లేవు. ఆరోగ్యవంతులను సమాజానికి అందించాలని భావించి పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించడం ఆరోగ్య రక్ష పథకం ముఖ్య ఉద్దేశం. వారంలో ఒకరోజు ప్రభుత్వ, మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాలలు, హాస్టళ్లకు వెళ్లి అక్కడ చదువుకొనే విద్యార్థులకు పూర్తిగా వైద్య పరీక్షలు చేసి శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించడం మొదటి దశ. తర్వాత వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు నిర్వహించాల్సి వుంటుంది. మొదట వైద్యులు జిల్లాలోని 3,520 పాఠశాలల్లో దాదాపు రెండు లక్షల

పేరుకే పథకం - చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

మందికి పైగా విద్యార్థులుండగా లక్ష మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో రెండు వేల మంది పిల్లలకు శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. పరీక్షలు అయితే నిర్వహించారు కానీ ఏడాది గడుస్తున్నా ఒక్కరికి కూడా ఆపరేషన్ చేయలేదు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్కసారి కూడా వైద్య పరీక్షలు జరుపలేదు. కంటి జబ్బులు, చర్మవ్యాధులు, కడుపునొప్పి, ఇతరత్రా అనారోగ్య సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నా సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య రక్ష పథకం చిన్నారులకు ఎలాంటి రక్షణ ఇవ్వలేకపోతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ పథకం లక్ష్యం నీరుగారి పోతోంది.

కంప్యూటర్ టీచర్లకు అత్తెసరు జీతాలు



కలెక్టరేట్ ముందు కంప్యూటర్ ఉపాధ్యాయులు నిర్వహించిన వంటా, వార్పు కార్యక్రమంలో పాల్గొన్న అనిల్‌కుమార్ యాదవ్.

ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టినప్పటికీ ఆ విద్యను బోధించే వారి జీతభత్యాల గురించి పట్టించుకోక పోవడంతో ఆ ఉపాధ్యాయులు ఆందోళన బాటపట్టారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ కంప్యూటర్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కొన్నాళ్ల క్రిందట అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను సరఫరా చేసింది. ఉన్నత పాఠశాలలను సక్సెస్ పాఠశాలలుగా పేరుమార్చి కంప్యూటర్ విద్యను అందిస్తున్నా, అందుకు ఆయా ఏజెన్సీలకు లక్షల రూపాయలు చెల్లిస్తున్నా బోధకులకు మాత్రం జీతం 1900 రూపాయల నుంచి 2500 వరకు మాత్రమే చెల్లిస్తుండడం పట్ల కంప్యూటర్ టీచర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొనింది. దీనిపై పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, చివరకు ధర్నా చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నానుద్దేశించి కంప్యూటర్ శిక్షణనిచ్చే ఉపాధ్యాయులు తమ డిమాండ్లను ప్రస్తావించి జివో 4271 ప్రకారం 10,200 రూపాయలు కనీస వేతనంగా ఇవ్వాలని, మెటర్నిటీ లీవ్ మంజూరు చేయాలని, జీతం పూర్తిగా చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జీతాల కోసం కంప్యూటర్ టీచర్లు ఆందోళన చేపట్టడం సబబే అయినా ఆయా పాఠశాలల్లో ఎంతమేర విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానాన్ని అందిస్తున్నారో మరొకసారి ఆత్మ విమర్శ చేసుకొంటే బాగుంటుంది.

కౌలుదారులకు రుణాలు

ఈ అంశంపైనే దృష్టి పెట్టిన కలెక్టర్



హన కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం వుంది.

జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్‌రెడ్డి కౌలు రైతులకు వ్యవసాయ రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలుదారులకు వ్యవసాయ రుణాలు అందించాలని రెండు నెలల క్రితం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. "సాగుదారుల రక్షణ హస్తం" పేరుతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. కౌలుదారులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేయడంలో కొన్ని బ్యాంకుల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయం రైతు సంఘాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన రంగంలోకి దిగాల్సి వచ్చింది. జిల్లావ్యాప్తంగా 30వేల మంది కౌలు రైతులను గుర్తించారు. వీరందరికీ ఈ నెల 30వ తేది లోపల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. దేశంలో తొలిసారిగా మన రాష్ట్రంలో కౌలుదారుల రక్షణ చట్టాన్ని అమలు చేస్తుంది ప్రభుత్వం. ఈ పథకం వల్ల భూమి హక్కుదారులకు ఎటువంటి ఇబ్బంది వుండబోదని అధికారులు చెబుతున్నా, రైతులకు అవగా

గ్రామాలను అభివృద్ధి చేయండి!

ఆర్ఐడిఎఫ్ నిధులున్నాయి

గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులపై దృష్టి సారించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్ఐడిఎఫ్‌కు తొలిసారిగా 2002 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా విడుదలయ్యే నిధులను ఖర్చు చేసేందుకు జిల్లాస్థాయిలో కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వివిధ దశల్లో నిధులు మంజూరు చేస్తారు. నిధులు మంజూరు దగ్గర నుంచి ఖర్చుల వివరాలు, పర్యవేక్షణ బాధ్యతలు పంచాయితీ అధికారులు చేపట్టాలని ప్రభుత్వం పేర్కొంది. అయితే వివిధ రకాల కారణాల వల్ల ఆర్ఐడిఎఫ్ కమిటీలు సక్రమంగా పనిచేయకుండా పోయాయి. దీంతో ప్రభుత్వం కూడా నిధుల విడుదలను నిలిపివేసింది. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న సంకల్పంతో తిరిగి ఆర్ఐడిఎఫ్ కింద నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఇక నుంచి ప్రతి మూడు నెలలకోసారి కమిటీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

మేకపాటి మెడకు

మొదటి పేజీ కొరవ

విభాగం దృష్టిని ఆకర్షించింది. ఇందులో ఏదో మర్మం వుందనే అనుమానంతో తీగ లాగడం మొదలు పెట్టారు.

మరొకప్రక్క మొన్న మార్చి నెలలో 3ఐ ఇన్‌ఫ్రా ఫండ్ అనే విదేశీ కంపెనీ కెఎంసిలో 69.81 మిలియన్ పౌండ్లు (దాదాపు 550 కోట్ల రూపాయలు) ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడి పెట్టింది. రోడ్ల రంగంలోని కంపెనీలకు ఇంత భారీ స్థాయిలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడి లభించడం గొప్ప విశేషంగా భావించాలి. నిజానికి కెఎంసి కంపెనీకి ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులు కొత్త కాదు. 2007లో బ్లూ రివర్ క్యాపిటల్, సెక్వోయి క్యాపిటల్ అనే రెండు విదేశీ సంస్థలు కలిసి 35 మిలియన్ డాలర్లు (దాదాపు 130 కోట్ల రూపాయలు) పెట్టుబడి ఇచ్చాయి.

అయితే ఇటీవల కెఎంసి కంపెనీ వ్యాపార టర్నోవర్‌లో పెద్ద పెరుగుదల లేదు. గత రెండేళ్ల కంటే తగ్గిందట కూడా. వ్యాపారపరంగా పురోగతి లేని కంపెనీలో ఒక విదేశీ సంస్థ ఒకేసారి ఇంత పెద్ద మొత్తం పెట్టుబడిగా పెట్టడం సిబిఐ దృష్టిని ఆకర్షించింది. మరొకప్రక్క గత ఏడాది కాలంలో కెఎంసి కంపెనీ కొన్ని బ్యాంకులకు నిర్ణీత సమయం కంటే ముందుగా 150 కోట్ల రూపాయల వరకు అప్పు చెల్లించిందట.

ఖరీదైన పడవ కొన్నాడు!

వీటన్నిటికంటే విశేషం – గౌతమ్‌రెడ్డి ఇటీవల 220 కోట్ల రూపాయలు వెచ్చించి ఒక విలాసవంతమైన పడవ (యాచ్) కొనుగోలు చేయడం. అరబ్ షేక్‌లు, అమెరికన్ బిలియనీర్లు మాత్రమే ఇటువంటి విలాసవంతమైన నౌకలు కొంటూ వుంటారు. వాటిలో స్వర్గసౌఖ్యాలు అమర్చి వుంటాయి. ఇంద్రలోకపు అలంకరణలుంటాయి. భారతదేశంలో ఏ పారిశ్రామికవేత్తకు కూడా ఇంత ఖరీదైన నౌక లేదు. బొంబాయిలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలో ఈ పడవకు లంగరు వేసి, తన మిత్రులకు ఖరీదైన విందు వినోదాలు చేశాడట గౌతమ్‌రెడ్డి. బొంబాయి కుబేరులకే ఆ విలాసం చూసి కన్ను కుట్టిందని చెప్తున్నారు. ఈ వార్తలు సిబిఐ చెవికి చేరాయి.

దర్యాప్తు మొదలు...

దానితో రాజమోహన్‌రెడ్డి కంపెనీల మీద ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది సిబిఐ. 3ఐ సంస్థ పెట్టిన 550 కోట్ల పెట్టుబడి నిజంగా ప్రైవేటు ఈక్విటీయేనా లేక విదేశాలలో దాచిన మీ స్వంత సొమ్ము ఈ రూపంలో వెనక్కు తెచ్చారా? రెండేళ్లుగా టర్నోవర్‌లో పెరుగుదల లేకున్నా మీకు అన్ని బ్యాంకులు అన్ని వేల కోట్ల రూపాయల అప్పులు ఎట్లా ఇచ్చాయి? అందుకు మీకున్న అర్హతలేమిటి? ఆస్తు లేమిటి? బ్యాంకులకు 150 కోట్ల రూపాయల ముందస్తు చెల్లింపు ఎట్లా చేశారు? ఒకపక్క అప్పులు చేస్తూ, మరొకప్రక్క ముందస్తు చెల్లింపులకు మీకు డబ్బెక్కడిది? కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీకు ఇచ్చిన వయబిలిటీ గ్యాప్ ఫండ్ గ్రాంటుల మతలబు ఏమిటి? ఏ రాజకీయవాదులు మీకు ఈ సిఫార్సు చేశారు? వారికి మీరెంత వాటా ఇచ్చారు?

సిబిఐ అధికారులు ఈ ప్రశ్నలన్నీ అడుగుతున్నారిప్పుడు. వాటికి రాజమోహన్‌రెడ్డి దగ్గర సరైన సమాధానాలుంటే ఫర్వాలేదు. కానీ ఈ భారీ లావాదేవీలలో ఏ మాత్రం అనుమానం తలెత్తినా జగన్ అక్రమ ఆస్తులతో పాటుగా ఆయనపై కూడా దర్యాప్తు మొదలు పెట్టడం ఖాయంగా కన్పిస్తున్నది. విచారణ ప్రాథమిక స్థాయిలోనే వుంది కాబట్టి, ముందు ముందు ఏమి జరుగుతుందో వూహించి చెప్పడం కష్టం.

రాజమోహన్‌రెడ్డి మొండిగా జగన్ పక్షం నిలబడడానికి, ఈ సిబిఐ కేసుకు ఏదైనా బాద రాయణ సంబంధం వుందా అన్నది ప్రశ్న. పార్ల మెంట్ సభ్యుడిగా వుంటూ కూడా, జగన్‌తో కలిసి కాంగ్రెస్ మీద తిరుగుబాటు ప్రకటించడం వల్లనే ఈ సిబిఐ వుచ్చు బిగిస్తున్నారేమో అనే సందేహం వుంది. లోగుట్టు పెరుమాళ్లకెరుక.

ఈ సమ్మెకు ముగింపేది

16వ పేజీ కొరవ

చ్చాడు. కాల్పుల వరకు పరిస్థితి రాకూడదని, కనీసం లాఠీలు కూడా వాడవద్దని ఉత్తర్వులు చేశాడు. అందువల్లనే ఉద్యమకారులు ఆంధ్ర తెలంగాణ సరిహద్దులలో అడ్డు గోడలు కడుతున్నా పోలీసు చూస్తూ వుండిపోయింది తప్ప నివారించే ప్రయత్నం చేయలేదు. ఎక్కడైనా ఒక్క చిన్న సంఘటన జరిగి, ఉద్యమకారులకు శారీరక గాయాలు తగిలినా, కాల్పులలో మరణాలు సంభవించినా ఉద్యమం మరింత ఉధృతమౌతుందన్నది కిరణ్ భయం. డిజిపి దినేష్‌రెడ్డి కూడా అదే అభిప్రాయంతో వున్నాడు. దానితో పోలీసులకు కాళ్లు చేతులు కట్టేసినట్లుంది పరిస్థితి.

అయితే ఈ సమ్మెకు ముగింపు ఎప్పుడన్నది ప్రశ్న. తెలంగాణపై కేంద్రం ఇప్పటికీ ఒక అభిప్రాయానికి రాలేదు. కాంగ్రెస్ పార్టీ కూడా ఒక అంచనాకు రాలేదు. ఆ ప్రయత్నం మొదలు పెట్టిన గులాం నబి అజాద్ అమెరికాలో వున్నాడు. ఆయన ఎప్పుడు వస్తాడో, వచ్చిన తర్వాత తీరిక చూసుకొని ఎప్పుడు చర్చలు మొదలు పెడతాడో, వాటి మీద ఒక అంచనాకు వచ్చి నివేదిక ఇస్తాడో తెలియదు. మరొకప్రక్క సోనియాగాంధీ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె ఎవరినీ కలవడం లేదు, ఏ విషయమూ మాట్లాడడం లేదు. ఇంత కీలకమైన నిర్ణయం ఆమె ఆమోదం లేకుండా తీసుకోవడం అసాధ్యం. ప్రధానమంత్రికి అంత చొరవ లేదు. ఆమె ఆరోగ్యం కుదుట పడే వరకు తెలంగాణ నిర్ణయం వాయిదా పడడం అంటే కనీసం కొన్ని నెలల పాటు వేచి వుండక తప్పదు. అంతవరకు సమ్మె కొనసాగించడం సాధ్యమా? అంతదూరం అవసరం లేదు, మరొకటి రెండు వారాలు సమ్మె జరిగితే చాలు, రాష్ట్రం అంధకార బంధురమై పోతుంది. కరెంట్ సమస్య ఒక్కటి చాలు జన జీవనాన్ని చిద్రం చేయడానికి. సింగరేణి నుంచి బొగ్గు సరఫరా వారం రోజుల లోపల ప్రారంభం కాకుంటే, రాష్ట్రంలోని ముప్పాతిక భాగం థర్మల్ విద్యుత్ కేంద్రాలు మూత పడిపోతాయి. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి రాజకీయ ధీరత్వం కావాలి. ఇందిరా గాంధీ, మర్రి చెన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి వంటి నేతలకే అది చెల్లు. కిరణ్ వంటి వారి నుంచి ఆ సమర్థత ఆశించడం పొరపాటు. ఆ దృష్టితో చూసినప్పుడు ఆయన అనుసరిస్తున్న నిష్క్రియాపరత్వమనే వైఖరి సమంజసంగానే కన్పడుతున్నది. అన్ని సమస్యలనూ కాలమే పరిష్కరిస్తుందన్నది హిందూ వేదాంతులు చెప్పే మాట. దాన్నే అనుసరిస్తున్నాడు కిరణ్.

ప్రసన్న, విష్ణు ప్లేట్ ఫిరాయిస్తున్నారా?

కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి జగన్ శిబిరం నుంచి కిరణ్ ఆశ్రయంలోకి గోడ దూక వచ్చునని తెలుస్తున్నది. వీరిద్దరూ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డికి మంచి స్నేహితులు. వ్యక్తిగత సంబంధాలున్నాయి. ఆ చనువుతో ఆయన వారికి హితబోధ చేశాడని, రెండున్నరేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం వుండడం ఖాయమైనప్పుడు ఇప్పటి నుంచే జగన్ పక్కన చేరి పనులు పాడు చేసుకోవడం కంటే, నాతో వుంటే మీకు అన్ని విధాలా సహాయం చేస్తానని మాట ఇచ్చాడని, ఆ ఆకర్షణకు వారిద్దరూ లొంగి పోయారని చెప్తున్నారు. జగన్ మీద సిబిఐ దర్యాప్తు మొదలైనప్పటి నుంచి ఆయన శిబిరంలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలలో కొంత పునరాలోచన కన్పిస్తున్నది. జగన్ జైలుకు వెళ్తే పార్టీ గతి ఏమిటి, తమ భవిష్యత్తు ఏమిటి అన్న ఆందోళన చాలా మందిలో వుంది. ఈ వూగిసలాటను తన కనుకూలం చేసుకోవడానికి కిరణ్‌కుమార్ రెడ్డి నిశ్శబ్దంగా ప్రయత్నిస్తున్నాడు. ఆపరేషన్ ఆకర్ష అమలు చేస్తున్నాడు. ఆ గాలానికి నెల్లూరు జిల్లాకు సంబంధించి వీరిద్దరూ చిక్కుకున్నారని తెలుస్తున్నది.

జనవాణి

2వ పేజీ కొరవ

కొని బ్యాంకుల్లో దాచుకొని వాటిపై వచ్చే వడ్డీతో జీవనం సాగించే సగటు మధ్యతరగతి మానవుని సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

కె.చంద్రశేఖర్ నెల్లూరు

ఇంద్రగంటి శతజయంతోత్సవాలు

కవిత్వాకృతి, దాక్షారామ పుస్తక రచయిత, సంస్కృతాంధ్ర భాషా ప్రవీణులు, ప్రాచీనులలో ప్రాచీనులు, అభ్యుదయ కవులు, విమర్శనాగ్రేసరులు ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గారి శతజయంతోత్సవ సంవత్సరమిది. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి. ముఖ్యంగా శాస్త్రిగారు అధ్యాపకులుగా పనిచేసిన జవహర్ భారతి కళాశాల యాజమాన్యం ఈ బాధ్యత స్వీకరించమనవి.

ప్రొఫెసర్ నాగరాజారావు హైదరాబాద్

సంపాదకీయం బాగుంది

సెప్టెంబర్ 9తేది 'జమీన్‌రైతు' సంచికలో ఐఎఎస్ అధికార్ల అవినీతి అక్రమాలపై కరుకైన భాషలో వ్రాసిన సంపాదకీయం బాగుంది. ఐఎఎస్ అధికారులు 'అయ్యా ఎస్‌లు'గా మారడం వల్ల వ్యవస్థ సర్వనాశనమయ్యింది. మంచిపోస్టులు, డబ్బుకు ఐఎఎస్ అధికారులు లొంగిపోవడం వల్ల సామాన్యులు న్యాయం జరగక అల్లాడిపోతున్నారు.

పి.పినాకపాణి నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

3వ పేజీ కొరవ

పాల్గొనను 19వ తేది తరలి వెళ్లారు. డాక్టర్ 24వ తేది తిరిగి నెల్లూరు వస్తారు.

నెల్లూరు రోటరీక్లబ్‌కు అవార్డు

నెల్లూరు రోటరీ క్లబ్‌కు ప్రతిష్టాత్మకమైన రోటరీ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. మైసూరులో 18వ తేది జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షునిగా 2010–11 సంవత్సరంలో పనిచేసిన రాఘవేంద్రశెట్టి దీన్ని అందుకొన్నారు. ఈయన హయాంలో పోలియో నిర్మూలన, ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు రోటరీ ఫౌండేషన్‌కు మూడు లక్షల 15వేల రూపాయలు విరాళం సేకరించి ఇచ్చినందుకు ఈ అవార్డు నెల్లూరు రోటరీ క్లబ్‌కు దక్కింది.

నెల్లూరు శాస్త్రవేత్తకు పదోన్నతి!

హైదరాబాద్‌లోని రక్షణ రంగ సంస్థ డిఆర్‌డిఓలో శాస్త్రవేత్తగా పనిచేసే జి.సతీష్‌రెడ్డికి భారత ప్రభుత్వం "అవుట్ స్టాండింగ్ సైంటిస్ట్"గా ప్రమోషన్ ఇచ్చింది. సతీష్‌రెడ్డి ప్రతిభావంతుడైన శాస్త్రవేత్త. రక్షణ రంగంలో ఈయన శాస్త్రసాంకేతిక ఆవిష్కరణలు ఘనం. దీని మూలంగా మాజీ ప్రధాన మంత్రి వాజేపేయి చేతులమీదుగా యంగ్ సైంటిస్ట్, ఇప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ చేతులమీదుగా అగ్ని అవార్డు, రక్షణ మంత్రి ఆంటోని చేతులమీదుగా ఉత్తమ శాస్త్రవేత్త అవార్డులు అందుకొన్నారు.

సతీష్‌రెడ్డి స్వగ్రామం ఆత్మకూరు మండలంలోని మహిమలూరు. ఈయన రక్షణ రంగంలో శాస్త్రవేత్తగా ఇంకా ఎత్తుకు ఎదగాలని మనసారా కోరుకొంటున్నాం.

వైటిని పరామర్శించిన బాబు

నెల్లూరు పర్యటనకు విచ్చేసిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నేత వైటి నాయుడుని పరామర్శించారు. కొత్తూరు ఇందిరమ్మ ఇళ్లను తనిఖీ చేసి వస్తూ మార్గమధ్యంలో వైటి నివాసానికి వెళ్లి ధైర్యం చెప్పాడు. పార్టీ అండగా వుంటుందని చెప్పగా వైటి కన్నీళ్ల పర్యంతం అయ్యాడు.

అతను టాక్స్ పేయర్

తొలిరోజు జిల్లా పర్యటనలో చంద్రబాబు తన సహజసిద్ధమైన అలవాటుకు భిన్నంగా అక్కడక్కడ నవ్వులు పూయించారు. మద్యం మత్తులో తూలుతూ తనకు చేతులూపుతున్న ఓ వ్యక్తిని ఉద్దేశించి ఏమయ్యా ప్రభుత్వానికి పొద్దున్నే పన్ను చెల్లించావా అంటూ వ్యాఖ్యానించడంతో ఆ ప్రాంతం నవ్వులతో మారు మ్రోగింది. మద్యం త్రాగే వారందరూ ట్యాక్స్ పేయర్స్ అని ముక్తాయించాడు చంద్రబాబు.

బామా పాటల పోటీలు

కావలికి చెందిన బామా సాంస్కృతిక సంస్థ సెప్టెంబర్ 25న తెలుగు సినిమా పాటల పోటీలను నిర్వహిస్తోంది. రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సంగీత దర్శకుడు, గీత రచయిత రసరాజు విచ్చేస్తారని నిర్వాహకులు చెప్పారు.


చంద్రబాబు పర్యటనకు మిశ్రమ స్పందన!

● రెండున్నరేళ్ల తర్వాత నెల్లూరు పర్యటనకు వచ్చిన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు జిల్లాలో 200 కిలోమీటర్లు విస్తృతంగా పర్యటించినా ప్రజల నుంచి పెద్ద స్పందన వ్యక్తం కాలేదు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ప్రజాచైతన్యయాత్ర పేరుతో పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేశారు. సెప్టెంబర్ 20వతేది రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఆయనకు పెళ్లకూరు సరిహద్దులో జిల్లానేతలు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి నాయుడుపేట, కోట క్రాస్‌రోడ్డు, ఓజిలి, చింతవరం, మోమిడి మీదుగా నెల్లూరు, కొత్తూరు, ముసునూరివారి పాళెం వరకు సాగింది. ఈ పర్యటనలో చంద్రబాబు అవినీతి ప్రధానాస్త్రంగా చేసుకొని ప్రసంగాలను కొనసాగించడం విశేషం. 2జి స్పెక్ట్రం కుంభకోణం, జగన్ అవినీతి, గాలి జనార్ధన్‌రెడ్డి అక్రమాల నుంచి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. అటు రోడ్‌షోలు, ఇటు బహిరంగ సభలతో ప్రజలను ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. చింతవరం మాస్‌అప్పెరల్ ఫ్యాక్టరీని సందర్శించిన ఆయన అక్కడ భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడారు. వైఎస్ హయాంలో పేదల కడుపుకొట్టి పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టారన్నారు. పేద రైతుల నుంచి భూములు లాక్కొని వారికి స్వల్పంగా నష్టపరిహారం చెల్లించి బడా పారిశ్రామికుల కొమ్ముకాశారని, ఎస్ఇజడ్‌ల పేరుతో దోచుకతిన్నారని విమర్శించారు. రాజశేఖర్‌రెడ్డి పెంచి పోషించిన గాలి జనార్దన్‌రెడ్డి వంటి వారి ఆస్తులు వెంకటేశ్వరస్వామిని, కాళహస్తీశ్వరుడిని మించిపోయాయన్నారు. జిల్లాలో 70వేల ఎకరాలు ఈ విధంగా పారిశ్రామికులకు సంతర్పణ చేశారన్నారు. సిబిఐ దాడులతో భయపడి సోనియా గాంధీ కాళ్లు పట్టుకొన్నా జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని, త్వరలో ప్రజారాజ్యం పార్టీలాగే ఆయన కాంగ్రెస్‌లో చేరతాడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయని, గిట్టుబాటు ధర లేక జిల్లారైతాంగం 500 కోట్ల రూపాయలు నష్టపోయారన్నారు. కొత్తూరులో ఇందిరమ్మ ఇళ్లను రాత్రివేళ తనిఖీ చేసిన ఆయన పేదల ఇళ్లలోనూ కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొన్నారంటూ పరోక్షంగా రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డిపై విమర్శలు గుప్పించారు. ముత్తుకూరు మండలం ముసునూరువారిపాళెంలో జరిగిన సభలో చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలపై స్పందించారు. రాష్ట్రప్రభుత్వం పర్యావరణం, ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా ఇబ్బడిముబ్బడిగా ఎలా అనుమతులిస్తుందని ప్రశ్నించిన ఆయన విద్యుత్ ఉత్పాదనకు తాము వ్యతిరేకం కామని, అయితే పర్యావరణానికి హాని కలగని విధంగా ఏర్పాటు చేయాలన్నారు. అన్నా హజారేను ఆదర్శంగా తీసుకొని అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రెండోరోజు చంద్రబాబు నాయుడు క్షణం తీరికలేకుండా గడిపారు. పినాకిని గెస్ట్‌హౌస్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతో సమావేశమైన ఆయన అనంతరం అనిల్ గార్డెన్స్‌లో టిడిపి సర్వసభ్య సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు కర్తవ్యబోధ చేశారు. అలాగే కనుపర్తిపాడు ప్రియదర్శిని కాలేజీలో విద్యార్థులతో చర్చాగోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయానికి అక్కడ నుంచి జిపిఆర్ కళ్యాణ మండపంలో మేధావులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.



చంద్రబాబుకు జిల్లా సరిహద్దులో మంగళ హారతితో మహిళల స్వాగతం.



నాయుడుపేట రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు.

పెట్రోల్ ధరలు మళ్లీ పెంచడం అన్యాయం!

అసలే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో విలవిల్లాడుతున్న జనంపై కేంద్ర ప్రభుత్వం పెట్రోవాత పెట్టింది. లీటరుకు మూడు రూపాయలకు పైగా పెంచుతూ నిర్ణయించడంతో ధరాఘాతంలో కుటుంబపోషణ కష్టంగా మారిన సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మరింత భారం పడింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధర పెరిగిందనే నెపంతో పెట్రోలు ధరలు పెంచేస్తుండడంతో ప్రజలు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఈ ఏడాదిలో పెట్రోలు, డీజిల్ ధరలు ఇప్పటికే ఆరుసార్లు పెంచిన కేంద్ర ప్రభుత్వం తిరిగి చమురు మరోసారి ధరలు పెంచడంతో ప్రజలపై పెనుభారం పడింది. కంపెనీలపై నియంత్రణ ఎత్తివేయడం, రూపాయి విలువ పడిపోవడంతో వివిధ కంపెనీలు ఇబ్బడిముబ్బడిగా చమురు ధరలను పెంచేస్తున్నాయి. మొన్నటివరకు 70.27 రూపాయలు వున్న లీటరు పెట్రోలుపై 3.14 రూపాయలు పెంచడంతో, ఇతరత్రా పన్నులతో లీటరు ధర 74 రూపాయలు అయ్యింది. జిల్లావ్యాప్తంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ క్రింద 64 బంకులు, హిందుస్థాన్ పెట్రోలియం క్రింద 56, భారత్ పెట్రోలియం క్రింద 45 బంకులు వున్నాయి. వీటి ద్వారా రోజుకు ఒక లక్షా 21వేల లీటర్లు వినియోగం అవుతోంది. పెరిగిన ధరలతో చూస్తే ప్రజలపై రూ.1.65 కోట్ల అదనపు భారం పడింది. కేంద్ర నిర్ణయంతో ప్రతిపక్షాలన్నీ ఆందోళన చేపట్టాయి. నగరంలో వివిధ కూడళ్ల వద్ద బిజెపి, సిపిఐ, సిపిఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు వేరువేరుగా తమ నిరసనలు వివిధ రూపాలలో తెలియజేశారు. యుపిఏ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన ఆయా పార్టీలు అవినీతిని అరికట్టలేని చేతకాని ప్రభుత్వం ప్రజలపై ధరల భారాన్ని మోపుతోందని ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా యుపిఏ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశాయి.



మోటారు సైకిళ్లు నడపడం ఇక గగన కుసుమమే.



చేతకాని ప్రభుత్వం

పెట్రోలు ధరలను మరోమారు పెంచి కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం సామాన్యులపై పెనుభారం మోపింది. నిత్యావసర వస్తువుల ధరలను అదుపుచేయలేని ప్రభుత్వం పెట్రోలు ధరలను పెంచడం దారుణం. సామాన్యులు జీవించలేని విధంగా ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకొనే యుపిఏ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారు.

-కె.ఆంజనేయరెడ్డి, *బిజెపి జిల్లా అధ్యక్షుడు.*



అవినీతిని అరికట్టలేక...

కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం హయాంలో అవినీతి, అక్రమార్జన కుంభకోణాలు పెరిగిపోతున్నాయి. వాటిని అరికట్టలేక ప్రజలపై పడి ధరలను ఇష్టానుసారంగా పెంచడం సర్కార్ వైఫల్యానికి నిదర్శనం. తక్షణం నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించేలా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ తీరుపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

- మాదాల వెంకటేశ్వర్లు, *సిపిఎం.*



తీవ్ర ప్రభావం

పెట్రోలు ధరను అమాంతంగా 3 రూపాయలకు పైగా పెంచడం వల్ల ఆ ప్రభావం అన్ని రంగాలపై పడుతోంది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్న తరుణంలో వాటిని అదుపు చేయలేని ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపేలా పెట్రోల్ ధరలను పెంచడం దుర్మార్గచర్య. తక్షణం పెరిగిన ధరలను అదుపు చేసి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూడాలి.

- డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్, *వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.*

Regn.No. : RN 1156 / 57 J/Nellore/008/09-11

ఈ సమ్మెకు ముగింపేది?

- వారం రోజులలో బొగ్గు సరఫరా మొదలు కాకుంటే రాష్ట్రం అంధకార బంధురం.
- నిష్క్రియా పరత్వమే మెరుగన్న ధోరణిలో ముఖ్యమంత్రి.
- ఉద్యమకారుల మీద ఈగ వాలకూడదని పోలీసులకు ఆదేశాలు.
- బస్సులు లేక, పనులు లేక జనం అష్టకష్టాలు పడుతున్నారు.

తెలంగాణలో సకల జనుల సమ్మె రోజు రోజుకూ ఉధృత రూపం దాలుస్తున్నది. హైదరాబాదు మినహా తతిమా తెలంగాణ జిల్లాలన్నిటిలో జన జీవనం పూర్తిగా స్తంభించిపోయింది. బొగ్గు లేదు, కరెంటు లేదు, బస్సులు లేవు. పాఠశాలలు లేవు, ప్రభుత్వ కార్యాలయాలు లేవు, కోర్టులు లేవు చివరకు పరిశ్రమలు కూడా లేవు. పేద ప్రజలకు చేయడానికి పని దొరకడం లేదు. ఒకవేళ పని దొరికినా పని వున్న చోటుకు వెళ్లడానికి రవాణా వసతి లేదు. దిన కూలీ మీద ఆధారపడే వారు ఆకలితో అలమటించవలసిన దుర్గతి. కరెంట్ కోత వల్ల చిన్న తరహా పరిశ్రమలు మూతపడుతున్నాయి. దానితో వేలాది మంది కార్మికులు వీధినపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల జీతాలు రాకపోవచ్చు. అదే జరిగితే, వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక కష్టాలు అనుభవించక తప్పదు.

అయితే ప్రభుత్వం మాత్రం సమ్మె పట్ల చాలా ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నది. సమ్మె నివారణకు కానీ, కనీసం దానివల్ల ప్రజలకు కష్టాలను తగ్గించే ప్రయత్నం కానీ చేయడం లేదు. సమ్మె మరికొంత కాలం జరిగి, ప్రజలకే విసుగు వచ్చి, సమ్మె చేస్తున్నవారి మీద తిరగబడే పరిస్థితి రావాలని కోరుకొంటున్నాడు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి. ఈ సమస్యకు అదే పరిష్కారమని ఆయన భావన. నిజానికి అంతకంటే ఆయన చేయగల్గింది కూడా ఏదీ లేదు. సమ్మెకు కారణం – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. అది ముఖ్యమంత్రి చేతిలో లేదు. అందువల్ల ఉద్యోగులను చర్చలకు పిలవడం వల్ల కలిగే ఉపయోగం ఏదీ లేదు. వారికి ఏమని హామీ ఇవ్వగలడాయన? తెలంగాణ ఇస్తామనో, ఇవ్వమనో చెప్పవలసింది కేంద్ర ప్రభుత్వం. వారు ఆ విషయంలో ఉలకడం లేదు, పలకడం లేదు.

అయితే సమ్మె వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతినకుండా, ఉద్రిక్తతలు చెలరేగకుండా మాత్రం జాగ్రత్తపడుతున్నాడు కిరణ్‌కుమార్ రెడ్డి. అందుకాయన అనుసరిస్తున్న వ్యూహం – నిష్క్రియా పరత్వం. ఎంత పెద్ద ఆందోళన జరిగినా చూస్తూ వూరుకోవడం తప్ప జోక్యం చేసుకోవద్దని పోలీసు విభాగానికి స్పష్టమైన ఆదేశాలి


కొరవ 14వ పేజీలో

జగన్ అరెస్ట్ ఎప్పుడు?

వైఎస్ జగన్‌ను అరెస్టు చేస్తారా? చేస్తే ఎప్పుడు? అందరి మదినీ తొలుస్తున్న ప్రశ్నావళి. ఆయన అక్రమ ఆస్తుల మీద సిబిఐ దర్యాప్తు చాలా గుంభనంగా జరుగుతున్నది. సిబిఐ అధికారులు నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. కానీ వారి దర్యాప్తు పురోగతి ఏమిటో ఎవరికీ తెలియదు. ఎవరికి తోచిన వూహాగానాలు వారు చేసుకోవడం తప్ప దిల్‌కుష్ అతిథి గృహం లోపల ఏమి జరుగుతున్నదో ఎవరికీ తెలియదు. అందులోనూ జగన్ ఆస్తులతో పాటు, ఎమ్మార్ అక్రమాలు, గాలి జనార్దన రెడ్డి గని గోల్మాళ్లు, నూకారపు సూర్యప్రకాశ రావు బ్యాంకుల మోసం, కెఎంసి ఆర్థిక నేరాలు వంటి అంశాలు చాలా వాటిపై ఒకే సారి దర్యాప్తు జరుగుతున్నందు వల్ల ఎవరిని ఎందుకు పిలుస్తున్నారో ఏమి విచారిస్తున్నారో బయటున్న వారికి తెలియడం లేదు.

ఇప్పటికి సూచాయగా తెలుస్తున్న సమాచారాన్ని బట్టి జగన్ అక్రమ ఆస్తులు కూడబెట్టిన విషయం నిర్ధారణ అయినప్పటికీ వాటికి జగన్‌కు ప్రత్యక్ష సంబంధం నిర్ధారించి, న్యాయపరంగా కేసును బిగించడానికి తగిన ఆధారాలు సిబిఐకి ఇంకా దొరకలేదని చెప్తున్నారు. సరైన ఆధారాలు దొరికే వరకు, అందుకు ఎంతకాలం పట్టినా వేచి చూడడం సిబిఐ తత్వం. తొందరపడి నిందితుల అరెస్టులకు వారు పూనుకోరు. అందువల్ల కనీసం మరొకటిరెండు నెలలు పట్టినా జగన్ అరెస్ట్ అనేది జరగక పోవచ్చునని చెప్తున్నారు డిసెంబర్ లేదా జనవరి నెలలో ఆ స్థాయి చర్య లుంటాయని అంచనా.

జగన్ ఢిల్లీ పర్యటనలో ఏమి జరిగిందనే చర్చ కూడా వుంది. ఆయన ఢిల్లీ పెద్దలతో కాళ్లబేరం ఆడి వచ్చాడని ఒక వదంతి. తనను కాపాడమని దిగ్విజయ్ సింగ్, శరద్ పవార్ వంటి వారిని వేడుకొన్నాడట. సోనియా అనుమతి లేకుండా వారు జగన్‌కు అభయం ఇవ్వడం జరగని పని. అందువల్ల సోనియాగాంధీ ఆరోగ్యం కుదుటపడి, ఈ విషయం చర్చించే అవకాశం దొరికే వరకు సిబిఐ దర్యాప్తును నెమ్మదింప చేసే ప్రయత్నం ఒకటి జరుగుతున్నదని చెప్తున్నారు. అయితే కోర్టు ఆదేశాలతో జరిగే దర్యాప్తులో కేంద్ర నేతలు చేయగల్గింది కూడా ఏదీ వుండక పోవచ్చునని ఒక వాదన. ఏది ఏమైనా మరొక రెండుమూడు నెలల పాటు ఈ అనిశ్చిత స్థితి కొనసాగక తప్పదు.



Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore. E-mail : jaminryot@yahoo.com